


www.jananinadam.com

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

## అధిక ఉష్ణోగ్రత దృష్ట్యా అంగన్వాడి కేంద్రాలకు సెలవు

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిది02:** రోజురోజుకు అధికమవుతున్న వేసవి ఉష్ణోగ్రతల దలష్ట్యా తెలంగాణ మహిళ, శిశు సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు ఈ నెల 31వ తేదీ వరకు జిల్లాలోని అంగన్వాడీ ప్రీ స్కూల్ పిల్లలకు సెలవులు ప్రకటించడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీ కేంద్రం నుండి ప్రతిరోజు పౌష్టికాహారం పొందుతున్న గర్భిణులు, బాలింతలు, ప్రీ స్కూల్ వయసు పిల్లలకు నెలకు సరిపోయే విధంగా రేషన్ వారి ఇంటికి అందించడం జరుగుతుందని, అంగన్వాడీ టీచర్లు, సహాయకులు గఅహ సందర్శనలు చేస్తారని తెలిపారు.

సంపుటి: 1 సంచిక: 276 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | శని వారం 03-05- 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00



## హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

8న ప్రారంభించనున్న

# సీఎం రేవంత్



కేరళలో పలు అభివృద్ధి

# కార్యక్రమాలకు శ్రీకారం

డీప్ వాటర్ సీపోర్టురు ప్రారంభించిన ప్రధాని మోడీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేత శశిథరూర్ థరూర్‌ను చూసి కొందరికి నిద్ర పట్టదంటూ మోడీ చురకలు

తిరువనంతపురం,మే2 : కాంగ్రెస్ నేత శశిథరూర్ కేరళలో ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిపై మోడీ సెటైర్లు వేసారు. ఇది చూసి కొందరికి నిద్రపట్టదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విరిఖింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోడీ స్పందిస్తూ..

2వ పేజీలో...




ఢిల్లీలో ప్రకృతి

# ప్రకోపం

- భారీ వర్షానికి ఒకే కుటుంబంలోని నలుగురి బలి

- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో భారీ వర్షం
- భయపెడుతున్న ఉరుములు, ఈదురు గాలులు
- 40కి పైగా విమానాలు దారి మళ్లింపు, 100కి పైగా ఆలస్యం
- పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి, ట్రాఫిక్ జామ్‌లు
- ఉత్తర కోస్తాంధ్ర సహా పలు రాష్ట్రాలకు ఐఎండీ హెచ్చరికలు

ఢిల్లీ,: దేశ రాజధాని ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో (ఎన్‌సీఆర్) ఈ తెల్లవారు జామున కురిసిన భారీ వర్షం తీవ్ర విషాదం నింపింది. ఉరుములు, మెరుపులు, వడగళ్లు, బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా ద్వారక ప్రాంతంలో జరిగిన ఘోర ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు.

సోనియా, రాహుల్‌కు ఢిల్లీ కోర్టు

# నోటీసులు

2వ

ఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వేసిన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు విచారణ చేపట్టింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్ పత్రాలను పరిశీలించిన కోర్టు..






పాక్ గగనతలం

# మూసివేత

ఎయిరిండియాకు భారీ నష్టాలు

న్యూఢిల్లీ,మే2 : పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్-భారత్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న క్రమంలో పాక్ గగనతలం మూసివేతతో ఎయిరిండియాకు భారీగా నష్టాలు వస్తున్నాయి. పాకిస్థాన్‌పై భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలను నిలిపివేసింది. అనంతరం పాకిస్థాన్ వీసాలను రద్దు చేసింది. అంతేకా కుండా అటారీ సరిహద్దు మూసివేసింది. దీనికి బుదులగా పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. తమ వైపు విమానాలు రాకుండా అడ్డుకుంది. అయితే దీని కారణంగా ఎయిరిండియా భారీ నష్టాలను ఎదుర్కొంది. పాక్ గగనతలం ఏడాది పాటు మూసివేతతో ఎయిరిండి యా సంస్థకు రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లనుందని జాతీయ వార్తా సంస్థ వెల్లడించింది. ఎయిరిండియా సహా ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలు తాజాగా సూచనలు, సలహాలను పౌర వైమానిక శాఖకు తెలియజేశాయి. ఈ నేపథ్యంలో వీటిని పరిశీలించి తగిన పరిష్కారం వెతికే పనిలో ఆ శాఖ నిమగ్నమైం ది. ఏడాది పాటు పాక్ గగనతలం మూసివేస్తే సుమారు 600 మిలియన్ డాలర్లు అంటే రూ.5 వేల కోట్ల నష్టం వాటిల్లుతుందని ఎయిరిండియా పేర్కొంది. ఈ నేపథ్యంలో వైమానిక సంస్థ పలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిపెట్టాయి. ప్రస్తుతం దేశంలో ఎయిరిండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశా ఎయిర్ అంతర్జా తీయ సర్వీసులను నడుపుతున్నాయి. వైమానిక సంస్థలకు వారానికి రూ.77 కోట్ల అదనపు భారం పడొచ్చని అంచనా వేస్తున్నారు. ఇక భారత్ కూడా గత బుధవారం నుంచి పాకిస్థాన్ విమానాలకు మే 23వ తేదీ వరకు గగనతలం మూసివేసింది. ప్రస్తుతం రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.



ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు

# అమరావతి చిహ్నం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ

అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని అన్నా రు.. రూ.49 వేల విలువైన రాజధాని నిర్మాణాలు శంకుస్థాపన అనంతరం ఆయన తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించారు. రాజధాని కోసం వేలాది ఏకరాలు ఇచ్చిన రైతుల త్యాగం మరువలేనదని అన్నారు. అమరావతి స్వప్నం సాకారమవుతున్నట్లు కనిపిస్తోందన్నారు. చారిత్రక పరంపర, ప్రగతి రెండూ కలిపి పయనిస్తున్నట్లు ఉందన్నారు.. ఒక కొత్త అమరావతి, కొత్త ఆంధ్రప్రదేశ్ ను చూడబోతున్నామని మోదీ పేర్కొన్నారు. దుర్గాభవానీ కొలువైన ఈ భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అంటూ బౌద్ధ వారసత్వం, ప్రగతి కలగలిపిన ప్రాంతం ఇదని ప్రశంసించారు. ఇప్పుడు తాను ఈ పుణ్యభూమిపై నిలబడి ఉన్నారనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమ రావతికి ఉందన్నారు. ఇవి శంకుస్థా పనలు కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు నిదర్శనమని పేర్కొన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతమన్నారు. రికార్డు స్పీడ్‌లో అమరావతి నిర్మాణాలు కొనసాగేందుకు కేంద్రం సహకరిస్తుందని తెలిపారు. ఎపిలోని ప్రతి ఒక్కరి కలలను అమరావతి సాకారం చేస్తుందన్నారు ప్రధాని. నేను గుజరాత్ సీఎంగా ఉండగా, నాడు చంద్రబాబు ఆంధ్రప్ర దేశ్ సీఎంగా ఉన్నారు. టెక్నాలజీ, ఐటీ విషయంలో నాడు చంద్రబాబు రు చూపించిన చొరవ దగ్గరుండి తెలు సుకునే వాడిని. అప్పుడు తెలుసుకున్న విషయాలు ఈ రోజు మీ ముందు నేను చేయగలుగుతున్నాను అని మోదీ ప్రస్తావించారు. నా అనుభవం తో చెప్తున్నా, ఈ దేశంలో పెద్ద పెద్ద ప్రాజెక్ట్ లు చేయలన్నా, వేగంగా చేయలన్నా, క్వాలిటీతో చేయలన్నా చంద్రబాబుని మించి వారు లేరని ప్రశంసించారు మోదీ..



# అమరావతికి నిధులు ఎలా

విజయవాడ, మే 2: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను రూ. 77,249.15 వేల కోట్లు అంచనాతో చేపట్టినట్లుగా ప్రభుత్వం చెబుతోంది.ఒకవైపు లోటు బడ్జెట్.. మరోవైపు అప్పుల భారం ఉన్నప్పటికీ రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేస్తామంటోంది.మరి ఇన్ని వేల కోట్ల రూపాయల నిధులు ఏపీ ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తుంది?అమరావతి నిర్మాణ పనులకు నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?నిధులు ఎలా తెస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది?ఇప్పుడు చేపట్టనున్న అమరావతి పునర్నిర్మాణ పనులలో భాగంగా మొత్తం 100 పనులను రూ.77,249 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నట్లుగా రాష్ట్ర మంత్రి నారాయణ చెప్పారు."వరల్డ్ బ్యాంకు, ఏడీబీ చెరో రూ. 6,700 కోట్లు చొప్పున రూ.13,400 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించాయి. కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకు రూ. 5వేల కోట్లు ఇస్తోంది" అని వివరించారు.వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నుంచి వచ్చిన మొత్తంతో పాటు కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ కలుపుకొని ఈ ఏడాది ఏప్రిల్ 1న రూ.4,285 కోట్లు ఏపీకి అందాయని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.ఇవి కాకుండా హడ్కో నుంచి రూ.11వేల కోట్లు రుణంగా తీసుకోనుంది ఏపీ ప్రభుత్వం. ఇందుకు సంబంధించి సమ్మతి లేఖ (లెటర్ ఆఫ్ కన్సెంట్)ను తమ ప్రభుత్వం అందించిందని చెప్పారు నారాయణ.'బ్యాంకులు, ఫండింగ్ ఏజెన్సీల నుంచి తీసుకోగా.. మిగిలిన నిధులను భూములు మార్ట్‌గేజ్ చేయడం, విక్రయాలు, లీజుకు ఇవ్వడం ద్వారా సేకరించబోతున్నాం" అని నారాయణ చెప్పారు.వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నుంచి వస్తున్న రుణ భారం



పోచంపల్లిలో

ఐఐహెచ్‌టీఐ ఏర్పాటుకు

# కృషి

2వ పేజీలో...

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**భూదాన్ పోచంపల్లి, మే 02 :** భూదానోద్యమానికి నాంది పలికి, చేనేతకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన భూదాన్ పోచంపల్లిలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ (ఐఐహెచ్‌టీఐ) ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం యాదాద్రి భువ నగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి లో పోచంపల్లి ఇక్కత్ పరిశ్రమపై నిర్వహి ంచిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

# ఢిల్లీలో ప్రకృతి ప్రకోపం




మొదటిపేజీ తరువాయి...

బలమైన గాలుల ధాటికి ద్వారక ప్రాంతంలోని ఓ వ్యవసాయ భూమిలో ఉన్న బోరు బావి గదిపై పెద్ద వేప చెట్టు కుప్పకూలింది. దీంతో అందులో ఉన్న 26 ఏళ్ల మహిళ, ఆమె ముగ్గురు పిల్లలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను తొలగించి నలుగురినీ బయటకు తీసి, సమీపంలోని ఆర్‌టీఆర్ ఆసుపత్రికి తరలించారు. అయితే, వారు అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనలో మృతురాలి భర్త అజయ్‌కు స్వల్ప గాయాలయ్యాయి.ఐఎండీ హెచ్చరిక: ఢిల్లీలో గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో భీకరమైన గాలులు వీస్తాయని, తీవ్రమైన ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తొలుత రెడ్ అలర్ట్ జారీ చేసింది. నగరంపై దట్టమైన మేఘాలు ఆవరించడంతో తుఫాను తరహా పరిస్థితులు నెలకొన్నాయి. పాలం వాతావరణ కేంద్రం వద్ద గంటకు 74 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. ప్రగతి మైదాన్ వద్ద ఉదయం 5:30 నుంచి 5:50 గంటల మధ్య అత్యధికంగా గంటకు 78 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచినట్లు అధికారులు తెలిపారు. లోధి రోడ్, పీతంపుర వంటి ఇతర ప్రాంతాల్లోనూ గాలుల తీవ్రత అధికంగా ఉంది. పలుచోట్ల వడగళ్ల వాన కూడా కురిసింది. పరిస్థితులు కొంత మెరుగుపడిన తర్వాత ఐఎండీ రెడ్ అలర్ట్‌ను ఆరెంజ్ అలర్ట్‌గా మార్చింది. జనజీవనం అస్తవ్యస్తం: ఉదయాన్నే కురిసిన కుండపోత వర్షంతో లజ్‌పత్‌నగర్, ఆర్‌కేపురం, ద్వారక సహా అనేక కీలక ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ఉదయం అత్యంత రద్దీగా ఉండే సమయాల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో విమాన సేవలు ప్రభావితమయ్యాయి. 40కి పైగా విమానాలను దారి మళ్లించగా, సుమారు 100 విమానాలు ఆలస్యంగా నడిచాయి. ప్రయాణికులు తమ విమాన షెడ్యూళ్ల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు సంబంధిత విమానయాన సంస్థలతో సంప్రదింపులు జరపాలని ఢిల్లీ విమానాశ్రయ అధికారులు 'ఎక్స్' ద్వారా సూచించారు. ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి సంస్థలు కూడా ప్రయాణికులకు ఇదే విధమైన సూచనలు చేశాయి. ఉత్తర భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా వాతావరణం సరిగా లేకపోవడంతో విమాన కార్యకలాపాలపై ప్రభావం పడిందని ఎయిర్ ఇండియా పేర్కొంది.ఆంధ్రప్రదేశ్‌కు హెచ్చరిక: వాతావరణ ప్రభావం ఉత్తర, తూర్పు, దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాలపై కూడా ఉంటుందని ఐఎండీ తెలిపింది. రాబోయే కొన్ని గంటల్లో పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, నైరుతి రాజస్థాన్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని గంగా పరీవాహక ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తర కోస్తాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, వడగళ్లు, బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, చెట్లు, విద్యుత్తు స్తంభాల కింద ఉండవద్దని సూచించింది. రైతులు వ్యవసాయ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరింది.

# సామాజిక సంస్కర్త భగవద్ రామానుజులు

## రామానుజుల జయంతి సందర్భంగా

తిరుమల, : భగవద్ రామానుజాచార్యులు వెయ్యేళ్ల క్రితమే సమానత్వాన్ని బోధించి గొప్ప సంఘసంస్కర్తగా నిలిచారు. అప్పటికాల మాన పరిస్థితులకు అనుగుణంగా వైష్ణవ ఆలయాల్లో పూజా విధా నాలను ఏకీకృతం చేసిన ఘనత రామానుజులవారికే దక్కింది. భారతీ య సనాతనధర్మంలో అద్వైతాన్ని శ్రీ ఆదిశంకరాచార్యులు, ద్వైతాన్ని శ్రీ మధ్వాచార్యులు, విశిష్టాద్వైతాన్ని శ్రీ రామానుజా చార్యులు బోధించి ఆధ్యాత్మిక బీజాలను నాటారు. భగవద్ రామానుజాచార్యులు సాక్షాత్తు ఆదిశేషుని అంశంగా భావిస్తారు. రామానుజాచార్యులు శాస్త్రాన్ని, సంప్రదాయాన్ని పటిష్టంగాఅమలుచేసి ఆలయాలనుఅభివృద్ధి చేశారు. తిరుమల శ్రీవారి ఆలయమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రత్యేకించి దళితులకు చాపకూడు అమలుచేసి వారిని అంటరానితనం నుంచి దూరం చేశారు. వారికి కూడా నారాయణ మంత్రోపదేశం చేశారు. శ్రీభాష్యకారుడై, విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని స్థిరముగ నిలిపిన ధీశాలి రామానుజులవారు. కలియుగంలో వేంకటేశుడే గతి అని చాటిన గురువు ఆయన. కొండను ఆదిశేషుడని భావించి మోకాలుతోటే కొండనెక్కిన భక్తి పరుడు. కేవలం మనకే కాక శంఖ చక్రా క్రియాది కార్యాలను స్వామికి చేసి ఆచార్యుడంటే ఇతనే అని అనిపించుకున్న వారు ఆయన. స్వామికి ఊర్ధ్వపుండ్రమును ధరింపజేసి లోకానికి ఆయన శోభను ప్రకాశింప జేసాడు. వేంకటేశ్వరుడిని లోకానికి ప్రకటింపజేసి అక్కడ ఆలయ నిర్వహణను భగవత్ రామానుజులవారు చక్కపరిచారు. కొండపై పూలు స్వామికి తప్ప ఇతరులకు అర్హతలేదు అని నియమం ఏర్పాటు చేసారు. నీలకంఠుడిచే పూజింపబడ్డ నారసింహ మూర్తికి ఆరాధనాలోపం జరగకూడదని శ్రీనివాసుని ధివ్య విమానమునకు అభిముఖంగా నారసింహ మూర్తిని ప్రతిష్ఠించారు. దేవాలయం చుట్టు తిన్నని మాడ వీధులను నిర్మించి ఉత్సవములను కొండపై జరిగేట్టు చేసారు. అక్కడ నిత్యారాధనకు అర్చకులని ఏర్పాటు చేసారు. కొండపై మృతకళేబరములకు దహన సంస్కారం జరపరాదు అని నియమం ఏర్పరిచారు. మాడ వీధుల యందు పాదరక్షలు ధరింపరాదని నియమం ఏర్పరిచారు. రామానుజులవారు తిరుమల నంబి వద్ద రోజు రామాయణం నేర్చుచుండగా కొండ క్రింద లక్ష్మణహనుమత్సుగ్రీవాంగద సహితముగా శీరామచంద్ర మూర్తి విగ్రహముగా స్వామి దర్శనమిచ్చాడు. ఆమూర్తికి సీతను జతచేసి ఆరాధన, కళ్యాణము నిత్యంగా జరిగేట్టు నియమం ఏర్పరిచారు. వరాహమూర్తికి ఉత్సవ మూర్తిని ఏర్పరిచి విశేషోత్సవములు జరిగేట్టు నియమం ఏర్పరిచారు. శ్రీనివాసుడికి ఇష్టమైన దివ్య ప్రబంధ గానములని తోమాల సేవగా ఏర్పరిచారు. ఆలయానికి ఎదుట జీయరుకు నివాసం ఏర్పరిచి తానారాధించిన శీరామచంద్ర మూర్తి విగ్రహముగా స్వామి దర్శనమిచ్చాడు. ఆమూర్తికి సీతను జతచేసి ఆరాధన, కళ్యాణము నిత్యంగా జరిగేట్టు నియమం ఏర్పరిచారు. వరాహ మూర్తికి ఉత్సవ మూర్తిని ఏర్పరిచి విశేషోత్సవములు జరిగెట్టు నియమం ఏర్పరిచారు. శ్రీనివాసుడికి ఇష్టమైన దివ్యప్రబంధ గానములని తోమాల సేవగా ఏర్పరిచారు. తిరుమలలో ఆచార విశేష వ్యవస్థల ధర్మ పరిరక్షణకు తగు వ్యక్తులను ధర్మరక్షకులుగా నియమించారు. సర్వలోక హితకరమైన శ్రీమద్రామానుజాచార్యుని దివ్యాజ్ఞ సమస్త దేశములయందు, దిక్కులయందు, అన్ని కాలములయందు అప్రతిహతంగా వర్ధిల్లుతున్నాయి.

# కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి...

ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుం ది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయిందని మోదీ చమత్కరించారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమా ల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానా ల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలి గా. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించానని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ అధినాయత్వంతో శశిథరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా థరూర్ తన సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ మధ్య ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం మొదలైంది. ఇక, భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ ఆయన మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశమైంది. తిరువనంతపురం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన శశి థరూర్ గురించి ప్రధాని నేరుగా ప్రస్తావించడం అరుదైన విషయమని చెప్పవచ్చు. అంతేకాదు ఇప్పుడు శశి థరూర్ బీజేపీలో చేరారా అనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు కేరళలోని కాంగ్రెస్ పార్టీలో థరూర్ స్థానం గురించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో వచ్చాయి. ఇదే సమయంలో థరూర్ తన వ్యక్తిగత ఇమేజ్‌ను పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వేరుగా ప్రొజెక్ట్ చేస్తున్నారనే అభిప్రాయం బలంగా వినపడుతోంది.

# మోదీ సహకారంతో అమరావతిని ప్రపంచం గర్వించేలా నిర్మిస్తామని ధీమా: ముఖ్యమంత్రి

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో అమరావతిని ప్రపంచం గర్వించేలా నిర్మిస్తామని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో చరిత్రాత్మక విజయం సాధించిందని చంద్రబాబు గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వెంటిలేటర్‌పై ఉందని, ప్రధాని మోదీ అండతో దానిని తిరిగి గాడిలో పెడుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైఎస్‌ఆర్‌సీపీ పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నామని అన్నారు. అమరావతి కేవలం ఒక నగరం కాదని, అది ఐదు కోట్ల ఆంధ్రుల సెంటిమెంట్ అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. రాజధాని నిర్మాణం కోసం నాడు 29 వేల మంది రైతులు తమ భవిష్యత్తును త్యాగం చేసి 34 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారని గుర్తుచేశారు. చారిత్రకంగా అమరలింగేశ్వర స్వామి, కృష్ణానది, బౌద్ధారామాలకు నిలయమైన అమరావతి అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రైతులు చెప్పలేని కష్టనష్టాలు అనుభవించారని, వారి పోరాటం, త్యాగం మరువలేనిదని అన్నారు. అమరావతి ఉద్యమం లాంటి దాన్ని తన జీవితంలో చూడలేదని కొనియాడారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ఏకపక్ష తీర్పుతో అమరావతికి మళ్లీ ప్రాణం పోశారని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని పునర్ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజని చంద్రబాబు అభివర్ణించారు. ఐదు కోట్ల మంది ప్రజలు గర్వంగా 'ఇది మా రాజధాని' అని చెప్పుకునేలా అమరావతిని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాలకు కేంద్రంగా, ప్రపంచంలోని అన్ని ప్రధాన నగరాలతో అనుసంధానమై ఉండేలా, గ్రీన్ ఎనర్జీతో కాలుష్య రహిత నగరంగా అమరావతిని అభివృద్ధి చేస్తామని వివరించారు. అమరావతిలో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు చదువుకునేలా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని స్థాపించి ఐటీ విప్లవానికి నాంది పలికామని, దానిని నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రారంభించారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చు కున్నట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఏఐ (కృత్రిమ మేధ) రంగంలోనూ ఏపీ దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడేళ్ల తర్వాత అమరావతి నగరం పూర్తిస్థాయిలో రూపుదిద్దుకున్నాక, మళ్లీ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. అమరావతి అభివృద్ధికి మోదీ అందిస్తున్న సహకారం చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన ఆశీస్సులు తమకు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. కేవలం అమరావతే కాకుండా, రాష్ట్రంలోని అన్ని 26 జిల్లాలను సమానంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇవాళ అమరావతికి వర్ష సూచన ఉందన్నారని, కానీ వర్షం రాకుండా దేవతలు మొత్తం ఆశీర్వదించారని చంద్రబాబు సంతోషంగా చెప్పారు. ప్రధాని మోదీ కూడా ఒక మాట అన్నారని, తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ సభ కూడా ప్రతికూల వాతావరణం కారణంగా రద్దవలేదని, ఇవాళ అమరావతి సభ కూడా సక్సెస్ అయి తీరుతుందని చెప్పారని చంద్రబాబు వివరించారు.

# అమరావతికి నిధులు ఎలా

మొదటిపేజీ తరువాయి...

పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ఏపీ ప్రజలపై పడే వీలుందని విజయవాడకు చెందిన ఆర్థిక శాస్త్ర నిపుణుడు ఒకరు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తన బ్యాలెన్స్ షీట్‌లోకి ఈ రుణాలను తీసుకుంటేనే ఏపీ భారం తగ్గుతుందని వివరించారు. అలాగే, 'మల్టీలేటరల్ లోన్ అసిస్టెన్స్' పేరుతో అమరావతి నిర్మాణానికి అప్పులు ఇస్తున్నామని చెబుతోంది కేంద్ర ప్రభుత్వం. వివిధ సంస్థలు లేదా బ్యాంకుల నుంచి ఈ రుణాలు ఏపీకి అందనున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని అవసరాన్ని గుర్తించి, మల్టీలేటరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సాయం అందేందుకు ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15 వేల కోట్లు సమకూరుస్తాం. వచ్చే సంవత్సరాల్లోనూ అదనపు నిధులు సమకూరుస్తాం' అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఈ రూ.15 వేల కోట్లు గ్రాంటా, లేక రుణమా అనేది ఆ ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. కానీ, ఆ రూ.15 వేల కోట్లతో పాటు చాలా వరకూ రుణాలు, రాష్ట్ర ప్రభుత్వానికి అందేలా కేంద్రం ఫెసిలిటేట్ చేస్తుందని, వాటితో పాటుగా కొంత గ్రాంటు కూడా ఉంటుందని తర్వాతి పరిణామాల్లో పలు ప్రకటనల ద్వారా స్థూలంగా తేలింది. ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 94(3) ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి అవసరమైన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందించాలనే నిబంధన ఉంది. ప్రకారం, ఇప్పటివరకు "స్పెషల్ అసిస్టెన్స్ (గ్రాంట్లు)" రూపంలో ఏపీ రాజధాని ప్రాంతంలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి రూ.2,500 కోట్లు ఇచ్చినట్లు కేంద్రం చెబుతోంది. ఈ ఏడాది మార్చిలో లోక్‌సభలో తిరుపతి ఎంపీ గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దీనిపై లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అమరావతి కోసం చేసే అప్పులు ఏపీ తీసుకునే రెగ్యులర్ రుణ పరిమితి (సీలింగ్) కిందకు రావని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అలాగే, వరల్డ్ బ్యాంకు రుణానికి ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఏడీబీ ఇచ్చే అప్పులకు ఫిబ్రవరి 10 నుంచి లోన్ టర్మ్ మొదలైందని కేంద్రం చెప్పింది. తాజాగా ప్రాజెక్టు ఖర్చులో పది శాతం మించకుండా (గరిష్ఠంగా రూ.1500 కోట్లు) 'స్పెషల్ అసిస్టెన్స్' కింద ఇవ్వనున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం గ్రాంటు కింద రూ.1,560 కోట్లు ఇస్తోందని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు. వరల్డ్ బ్యాంకు, ఏడీబీ, హడ్కో.. ఇలా వివిధ సంస్థల నుంచి తీసుకువస్తున్న అప్పులతో అంతిమంగా ప్రజలపైనే భారం పడుతుందని ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు చెప్పారు. "స్పెషల్ అసిస్టెన్స్ పేరుతో డబ్బులు ఇస్తున్నామని అంటున్నారు. వాటిని సీఆర్డీఏనే చెల్లించాలి. అది కాకపోతే రాష్ట్ర ప్రభుత్వం కట్టాలి. రాష్ట్రం కట్టకపోతే కేంద్రంపై భారం పడుతుంది. కానీ, కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఆంధ్రప్రదేశ్ నుంచే రికవరీ చేస్తుంది" అని ఆయన వివరించారు. అయితే, దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ, ప్రజలపై ఒక్క రూపాయి భారం పడకుండా అమరావతి నిర్మిస్తున్నామన్నారు. "గతంలో ల్యాండ్ పూలింగ్‌లో సేకరించిన భూమిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కూడా ఇచ్చేశాం. అవి పోగా, సీఆర్డీయేకి 4 వేల ఎకరాల భూమి మిగులుతుంది. ఆ 4 వేల ఎకరాలను భవిష్యత్తులో వేలం వేసి, రాజధాని నిర్మాణానికి వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, హడ్కో వంటి సంస్థల నుంచి తీసుకున్న రుణాలు చెల్లించేలా ప్రణాళికలు వేశాం" అని బీబీసీ ఇంటర్వ్యూలో మంత్రి నారాయణ చెప్పారు. "అమరావతి అనేది సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా నగరాన్ని నిర్మిస్తున్నాం" అని ప్రకటిస్తూ వస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) బడ్జెట్లో అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.6 వేల కోట్లు ప్రతిపాదించింది ఏపీ ప్రభుత్వం. ఇది ప్రతిపాదనే తప్ప కేటాయింపు కాదు. ఏపీ బడ్జెట్‌లో గత పదేళ్లగా అమరావతికి జరిగిన నిధుల కేటాయింపులు పరిశీలిస్తే..: 2015-16 బడ్జెట్ ? రూ.3,168 కోట్లు, 2016-17 ? రూ.1,500 కోట్లు, 2017-18 ? రూ.1,061 కోట్లు, 2018-19- రూ.1,000 కోట్లు. 2019లో జగన్ ప్రభుత్వ హయాంలో జులైలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.500 కోట్లు మాత్రమే కేటాయించారు. అనంతరం, మూడు రాజధానుల విధానాన్ని తెరపైకి తీసుకొచ్చి వైసీపీ ప్రభుత్వం అమరావతిని పక్కనబెట్టింది. ఆ తర్వాత నిధుల కేటాయింపు జరగలేదు. మరోవైపు, 2025-26 బడ్జెట్‌లో రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లుగా ఉంటుందని సభకు చెప్పారు ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఏడాది మార్చి 31నాటికి రూ.5,62,557 కోట్లు అప్పు ఉందని మార్చి 25న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంజక్ చౌదరి చెప్పారు. టీడీపీ ప్రభుత్వం 2019లో దిగేపోయే సమయానికి రూ.39,875 కోట్ల విలువైన పనులు నిర్మాణదశలో ఉన్నాయని అప్పట్లో సీఆర్డీఏ అధికారి ఒకరు చెప్పారని పేర్కొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుడు జులైలో అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై శ్వేతపత్రం విడుదల చేసింది. ప్రకారం, 2019కి ముందు ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు, రోడ్లు, ఇతరత్రా మౌలిక వసతుల కోసం రూ.51,687 కోట్లు అవసరమని అంచనా వేసింది. ఇటీవల విలేఖరులతో మాట్లాడుతూ, 2014-19 మధ్య దాదాపు రూ.5 వేల కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి పి.నారాయణ చెప్పారు. అయితే, 2019కి ముందు రూ.51 వేల కోట్లతో అంచనాలు వేసిన ప్రభుత్వం, కేవలం 5 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్న విమర్శలు కూడా వచ్చాయి. "అప్పటి ఖర్చులతో పోల్చితే భవనాలు, ఇతరత్రా వసతులకు సంబంధించి నిర్మాణ వ్యయం రూ.12,392 కోట్లకు పెరిగింది'' అని సీఆర్డీఏ తెలిపింది. ఇందులో ఐకానిక్ టవర్ల నిర్మాణం 2018లో అంచనా వ్యయం రూ.2271.14 కోట్లుగా ఉండేది. ప్రస్తుతం అంచనా వ్యయం రూ.4,688 కోట్లకు పెంచింది. మరోవైపు, తాజాగా అసెంబ్లీ భవన నిర్మాణం రూ.590 కోట్లు అంచనా కాగా? 4.48 శాతం ఎక్సెస్ తో ఎల్ అండ్ టీ సంస్థకు రూ.617 కోట్లకు పనులు అప్పగించింది. హైకోర్టు భవన నిర్మాణానికి రూ.750 కోట్లు అంచనా వ్యయం కాగా, 4.52 శాతం ఎక్కువకు రూ.786 కోట్లకు ఎన్సీసీ సంస్థకు పనులు అప్పగించింది.

# పోచంపల్లిలో ఐఐహెచ్‌టీఐ ఏర్పాటుకు కృషి

మొదటిపేజీ తరువాయి...



వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పించింది చేనేత పరిశ్రమని, రైతన్నలతో పాటు నేతన్నలను కూడా ఈ ప్రభుత్వం గుర్తించిందని, చేనేత కార్మికులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం చేనేత కార్మికులకు .లక్ష రూపాయల రుణాలను మాఫీ చేసిందన్నారు. హ్యాండ్లూమ్ పార్కును మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలో రైతు భరోసా స్కీమ్ లో టెక్నికల్ సమస్యలతో రైతులకు అందలేదని, త్వరలోనే భరోసా నిధులను విడుదల చేసేందు కు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర చేనేత నాయకుడు తడక వెంకటేశ్, టై అండ్ డై అసోసి యేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేశ్ యాద వ్, రాష్ట్ర నాయకుడు మురళి, జిల్లా నాయకులు గర్దాసు బాలయ్య, కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, గుణిగంటి వెంకటేశ్, నాయకులు, చేనేత కార్మికులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

# సోనియా, రాహుల్‌కు ఢిల్లీ కోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి...

ఈ మేరకు నిర్ణయం వెలువరించింది. కాగా, ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కి నోటీసులు ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వేసిన పిటిషన్‌పై గత వారం ఢిల్లీ కోర్టు విచారణ చేపట్టింది. అయితే ప్రతివాదులకు నోటీసులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. చార్జిషీట్‌లో సరైన పత్రాలు లేవని, ఆ పత్రాలను దాఖలు చేయాలని ఈడీ అధికారులను కోర్టు ఆదేశించింది. ఆ పత్రాలను పరిశీలించిన అనంతరం నోటీసుల జారీపై నిర్ణయం తీసుకుంటామని ఢిల్లీ కోర్టు తెలిపింది. తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ కోర్టు తన నిర్ణయాన్ని వెలువరించింది.

## రైతుల నుండి పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి02:** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 332 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు 154 కొనుగోలు కేంద్రాల ద్వారా 3 వేల 818 మంది రైతుల వద్ద నుండి 33 వేల 740 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 13 కోట్ల 43 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 6 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 155 లారీల ద్వారా 1 వేయి 600 నుండి 3 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 26 మిల్లులకు, జిల్లాలోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 3 కోట్ల రూపాయల నుండి 5 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్




జననినాదం,ఉట్నూర్ 02: ప్రతి ఒక్కరూ జ్ఞానాన్ని సంపాదించి మెరుగైన సమాజ నిర్మాణానికి పాటు పాడాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ పేర్కొన్నారు.శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని బిఎడ్ కళాశాలలో జరిగిన ఛాత్రోపాధ్యాయుల వీడ్కోలు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సరస్వతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గని మాట్లాడారు.నవ సమాజ నిర్మాణానికై ఛాత్రోపాధ్యాయులు బీజం వేయాలని అన్నారు.చదువే ప్రతి ఒక్కరి ఆయుధం కావాలని పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా ప్రతి ఒక్కరూ చదువునే ఆయుధంగా మలచి సమాజంలో పేరుకుపోయిన అజ్ఞానాన్ని రూపుమాపడానికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం, ఛాత్రోపాద్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి02:** జాతీయ స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో 75ం కేటగిరీలో సింగిల్స్, డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన జిల్లా క్రీడాకారుడు పి.రాజలింగు అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలో నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో థాయిలాండ్లో జరిగే అంతర్జాతీయ టోర్నమెంట్కు ఎంపికైన రాజలింగుకు బ్యాడ్మింటన్ సంఘం తరుపున 20వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల గోవాలో జరిగిన జాతీయ స్థాయి టోర్నమెంట్లో కాంస్య పతకం సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ కందికట్ల మధుకుమార్, ప్రతినిధులు నల్ల వెంకటేశ్వర్ల, నలివెల శంకర్, వెన్నపురెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించాలి

### ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు




**జననినాదం,తిర్యాణి 02: తిర్యాణి** మండలంలోని ఎర్ర బండ, గీసిగూడ, తాటి గూడా, ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం రోజున ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తిర్యాణి తహసిల్దార్ సూర్యప్రకాష్ కలిసి సూచించారు. ఈ ప్రాంతాల్లో ఎప్పటినుండో గిరిజనులు నివసిస్తున్న కానీ అడివిశాఖ అధికారులు ఇక్కడ ఉన్న భూములు తమవే అంటున్నారని, ఆ సమస్యను రెవెన్యూ సిబ్బంది పరిష్కరించి ఆదివాసులకు రైతుబంధుతో సహా ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా తాటిగూడ రోడ్డు నిర్మాణానికి కూడా రెవెన్యూ సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్, తిర్యాణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తారి సాగర్, మాజీ సర్పంచ్ కోట్నక గణపతి, నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, ఆదివాసీ నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

### ఏఎస్పీ చేతుల మీదుగా పోలీస్ లైబ్రరీ ప్రారంభం




జననినాదం,తిర్యాణి 02: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తిర్యాణి పాత పోలీస్ స్టేషన్ ను ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ శ్రీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో గ్రంథాలయంగా మార్చడం జరిగింది. ఇట్టి పోలీసు గ్రంథాలయాన్ని ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు, విద్యార్థులు, పాఠకులు, లైబ్రరీ ప్రేమికులు, పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఐ శ్రీకాంత్ కోరారు.

### డిఎంహెచ్ఓను బెదిరించిన వారిని అరెస్టు చేయాలి

పెద్దపల్లి ప్రతినిధి: ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లక్ష్మీ నగర్ స్వతంత్ర చౌక్ లోని మమత హాస్పిటల్లో అనుమతి లేకుండా లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ మిషన్ నడిపిస్తున్నా రని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా వైద్య అధికారి అన్న ప్రసన్నను చంపుతామని బెదిరించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మంథని చందు, పెద్దపల్లి మండల ఇంచార్జి ఆంబాల నరేష్, పట్టణ అధ్యక్షుడు పెర్క సాగర్ శుక్రవారం డిమాండ్ చేశారు. చట్ట వ్యతిరేకంగా లింగనిర్ధారణ చేస్తున్న హాస్పటల్ చీకటి బాగోతం బయటపెట్టి స్కానింగ్ సెంటర్ ను సీజ్ చేసి పంచనామా నివేదికను ప్రభుత్వానికి పంపిస్తున్న తరుణంలో డిఎంహెచ్ఓపై దాడికి పాల్పడిన డాక్టర్ ఎం. నాగిరెడ్డి, డాక్టర్ బంగి అనిల్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామిలపై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని, లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని అన్నారు.

## తిర్యాణిలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం




జిల్లా యువజన క్రీడల అధికారి రమాదేవి

**జననినాదం,తిర్యాణి 02:** ఆసిఫాబాద్ జిల్లాలో వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణకు సన్నాహాలు ప్రారంభం అయ్యాయి. జిల్లా యువజన క్రీడల అధికారి రమాదేవి శుక్రవారం శిక్షణ శిబిరాలను లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార ఆదేశాల మేరకు జిల్లాలో ఈ శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నారు. జిల్లా యువజన క్రీడ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలు మే 1వ తేదీ నుండి నుండి జూన్ 6 వరకు జిల్లాలో వివిధ మండలాల్లో నిర్వహించేందుకు అధికారికంగా చర్యలు చేపట్టారు. మొత్తం 10 క్రీడాంశాల్లో వేసవి క్రీడా శిక్షణాలు కేంద్రాలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగానే తిర్యాణి మండలంలో అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, శిక్షణ శిబిరాలను జిల్లా యువజన క్రీడల అధికారిణి ఆర్.రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు తగు సూచనలు చేశారు, వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, ముందు ముందు క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. కాగా వేసవి కాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని, సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రమశిక్షణతో ఆటలు ఆడి, భవిష్యత్తు కార్యాచరణను ఏర్పరచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడల అధికారి బండ మీనా రెడ్డి, మంచిర్యాల క్రీడల అధికారి జీవరత్నం, క్యాంపు ఇన్చార్జులు గుండం లక్ష్మణ్, సుభాష్, శ్రీను, కోచ్ లు విద్యాసాగర్, రవీందర్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణపై పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి02:** వేసవి తీవ్రత దఅష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అధిక ఉష్ణోగ్రత నేపథ్యంలో వైద్య-ఆరోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసిన, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్ళవలసి వస్తే తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు చేయకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాల కంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి, తెల్లటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు,సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం, సాయంత్రం వేళలలో ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న సమయాలలో పనులు చేసేలా, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు, త్రాగునీటి వసతి, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగాఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళి, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని, ప్రజలు అధిక ఉష్ణోగ్రత సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## రాంజీ గోండ్. మ్యూజియంలో పరికరాలు ఏర్పాటుకై వస్తువుల సేకరణ

### బాండేర్ సందర్శించిన అధికారులు




**జననినాదం,జైనూర్.మే 02:** హైదరాబాద్ లో నూతనంగా నిర్మిస్తున్న రాంజీ గోండ్ మ్యూజియం లో ఏర్పాటు చేయనున్న గోండు సంప్రదాయక వస్తువుల సేకరణలో భాగంగా శుక్రవారం సిర్పూర్ (యు) మండలంలోని బాండేర్ గ్రామానికి గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాద్ కేంద్ర కార్యాలయ అధికారులు భాను ప్రసాద్, కోట పుల్లయ్య, కోయిల రాజేష్, సాయి చరణ్ తో పాటు ఉట్నూర్ ఐటీడీఏ ఉద్యోగి వామన్‌రావు తో కలిసి సందర్శించారు. బాండేర్ మాజీ సర్పంచ్,వీటీడీఏ అధ్యక్షులు భీంరావ్‌లతో కలిసి రాంజీ గోంఢ్ నూతన మ్యూజియంలో ఆదివాసి వస్తువులు పరికరాలు ఏర్పాటు చేయడానికి వాటిని సేకరించడానికి వచ్చామని తెలిపారు దీంతో అధికారులు గ్రామస్తులతో సమావేశం అయ్యారు వాటి విషయమై చర్చించారు. సందర్శించిన అధికారులకు బాండేర్ వి టి డి ఏ అధ్యక్షులు కుమ్ర భీంరావ్, మాజీ సర్పంచ్ గ్రామస్తులు కలిసి వస్తువులను సమీకరించారు. ఇంకా కొన్ని గ్రామాలు సందర్శించి ఆదివాసి వస్తువులు పరికరాలు మ్యూజియంలో పెట్టడానికి సేకరిస్తున్నామని వారు తెలిపినట్లు వీ టిడిఎ అధ్యక్షుడుతెలిపారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే



**జననినాదం,ఉట్నూర్ 02:** ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలోశుక్రువారం 39కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ...సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు.మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జననినాదం,తిర్యాణి 02:** తిర్యాణి మండల కేంద్రానికి చెందిన మంతెన మల్ల గౌడ్ సతీమణి మాజీ జెడ్పిటిసి జువ్వాజి జ్యోతి అనిల్ గౌడ్, మాతృమూర్తి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్ అత్తమ్మ మంతెన మల్లక్క పరమపదించడంతో ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్, రేబ్బన, ఆసిఫాబాద్, కెరామెరి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రోజు నిర్వహించిన దిశ దినకర్మకు హాజరై అనిల్ గౌడ్ కుటుంబాన్ని పరమర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మల్లక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, మండల అధ్యక్షులు చిత్తారిసాగర్, నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్ బుద్దే చిన్నయ్య, చుంచు బాబురావు, అంకతి శ్రావణ్ తదితరులున్నారు.

# కుడితిలో పడ్డ ఎలుకలా కాంగ్రెస్ !



కులగణనపై కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకోవడంలో రాజకీయ ఎత్తుగడ ఉండే ఉంటుంది. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా కేబినేట్ కులగణన నిర్ణయం తీసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. ఓ రకంగా కులగణనతో మోడీని ఇరుకున పెట్టాలని చూసిన రాహు ల్‌ను గట్టి దెబ్బే కొట్టారని అనుకోవాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ రాహుల్ ఎంతగా వగచినా...ఇక్కడ చేసిన కులగణనతో ఒరింగేమీ లేదు. కులగణన చేపట్టామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ముందుగా సిఎం సీటును బిసిలకు ఇవ్వలేరు. ఇవ్వాలని రాహు ల్ కూడా పట్టుబట్టలేరు. అలాగే కులగణన కావాలంటూ గొంతుచించుకుంటున్న రాహుల్ తమ కుటుంబంలోని మూడు పార్లమెంట్ సీట్లను ముగ్గురు బిసిలకు ఇవ్వలేరు. కేవలం రాజకీయ డ్రామాల కోసం ఏదో ఒక సమస్యను తెరపైకి తేవడం, వాదులాడడం, గొంతు చించుకోవడం తప్ప..నిజంగా పేదలకు మంచి చేయాలన్న ధృఢసంకల్పం రాజకీయం నాయకుల్లో కొరవడుతోంది. దళితులు, ఆదివాసీలు, బిసిల పేర్లు చెప్పి ఓట్లు దండుకునే యత్నం తప్ప మరోటి కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యలో కొన్నేళ్లు తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..కులగణనపై నోరు మెదపలేదు. పదేళ్ల యూపిఎ పాలనలో కూడా రాహుల్‌కు ఈ ధ్యాస రాలేదు. మోడీ అధికారంలో రావడం...పాతుకు పోగానే రాజ్యాంగం, కులగణన గుర్తుకు వచ్చి ఊరూవాడా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణలో కూడా అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికల ముందు ప్రస్తావించిన సమస్యలపై పట్టింపు లేదు. అవినీతిలో కెసిఆర్ మునిగాడని, పదిలక్షల కోట్లు సంపాదించారని పదేపదే పాటపాడుతున్న అధికార కాంగ్రెస్ అవినీతిని రుజువు చేయలేక చతికిల పడింది. అందుకే రాజకీయాల్లో ఎవరి ఎజెండాలు వారివే. వాటిని తిప్పికొట్టేందుకు సహజంగానే ఎత్తులు వేస్తుంటారు. కాంగ్రెస్‌ను మరింత దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో ఇక వారికి ఈ అంశంపై మాట్లాడే అవకాశం లేకుండా చేయడమే మోడీ ఎత్తుగడగా కనిపిస్తోంది. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే చూడాలి. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ, రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోక్‌సభలోనే వ్యతిరేకిం చారంటూ బిజెపి నుంచి విమర్శలు వచ్చాయి. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులగణన గురించి ఆలోచన చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్న బిజెపి ప్రశ్నలకు కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు. కాంగ్రెస్ తన విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని దానిచుట్టే కార్యాచరణను రూపొందించుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్ల ఆధిక్యతను సాధిం చకుండా చేయటంలో కాంగ్రెస్ రాజ్యాంగం, కులగణన ప్రచారం బాగానే అడ్డుపడింది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీ గా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ, దీనికి తామే రోల్ మోడల్ అని రేవంత్‌రెడ్డి ఇప్పటికీ పదేపదే ప్రచారం చేస్తున్నారు. అందుకే బిజెపి ఓ రకంగా ఎత్తుకు పైఎత్తు వేసిందనే చెప్పాలి. కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రంను దెబ్బతీసే ఆలోచన లో భాగంగానే బిజెపి జనగణన-కులగణను ఆమోదించి ఉంటుంది. ఓ రకంగా రాజకీయంగా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం గానే చూడాలి. ఇది కాంగ్రెస్ చంకలు గుద్దుకుని ఎగిరే సందర్భం కూడా కాదు. బిజెపిని తక్కువ అంచనా వేసిన రాహుల్ తను తీసుకున్న గోతిలో తానే పడ్డారు. బిజెపి ఇలా చేస్తుందని ఊహించవుండరు. కులగణనపై కాంగ్రెస్ రాజకీయంగా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని చెప్పాల్సిందే. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే అసలు రంగు బయటపడుతుంది. ఒక్క కులంతోనే సరిపుచ్చకుండా సామాజికంగా వారి అర్థిక స్థిగతులను కూడా వెలికి తీస్తే మంచిది. అప్పుడు కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు అర్థం లేకుండా పోతుంది. ఎందుకంటే మారిన ప్రపంచ పరిస్థితుల్లో కులాల ఆధారంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని నిర్వచించలేని రోజులు ఇవి. కుల రిజర్వేషన్లు వచ్చినా అవి కేవలం..ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ. ప్రైవేటు రంగానికి కూడా రిజర్వేషన్లను వర్తింపచేయాలనే డిమాండు ఉధృతమైనా ఆచరించడానికి ఆయా సంస్థలు సిద్దంగా లేవు. అలా చేస్తే వారు బిచాణా ఎత్తేస్తారు. నిజానికి కులాలకు ఎంతవరకూ రిజర్వేషన్లు ఉండాలన్న విషయంపై రాజకీయంగా ఇప్పటివరకూ ఏకాభిప్రాయం లేదు. కులజనాభాను బట్టి వాటాలు నిర్ణయించి, ఉద్యోగావకాశాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తే..అది రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తుంది. ముందుగా రాజకీయంగా పదవులను ఇవ్వాలని కోరుతారు. సిఎంలు మొదలు మంత్రుల వరకు ఇప్పుడు పదవులు అనుభవిస్తున్న వారు చాపచుట్టేసి ఇంట్లో కూర్చోవాల్సి వస్తుంది. రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మిగతా చోట్ల డిమాండ్ అన్నది సాధ్యం కాదు. అందుకే కేవలం కులాల లెక్కలు సేకరించడం తో పాటు, ఆర్థిక స్థితిగతులను కూడా పక్కాగా తేలిస్తేనే ఏయే కులాల్లో ఎంతమంది పేదలు ఉన్నారో తేలుతుంది. జనాభా సేకరణ లో కులలెక్కలు చేపట్టం మొదలయితే ఇక ప్రతిసారీ ఇది కొనసాగిం చాల్సి ఉంటుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వ హయాంలో పదేళ్లక్రితం వందకోట్లకు పైగా ఖర్చుపెట్టి చేసిన కులగణనపై ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయారు. ఇప్పటికీ ఆ కుల నివేదికను బయటపెట్టలేక పోతున్నారు. కర్ణాటకలో రెండు ప్రధాన కులాలైన వక్కలిగలు, లింగాయతులు తమ జనాభాను తక్కువగా చూపించారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తెలంగాణ కులగణనపైనా విమర్శలు ఉన్నాయి. చాలాందిని లెక్కల్లోకి తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో కులగణన ద్వారా ఏం సాధిస్తారో కాంగ్రెస్ చెప్పగలగాలి. పార్టీపరంగా అమలుచేయగలగాలి. అప్పుడే డిమాండ్‌కు అర్థం ఉంటుంది. మొత్తంగా కులగణన చేపట్టాలన్ననిర్ణయంతో కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యిందనే చెప్పాలి.

## మర్డర్ కేసులో నిందితుడిని కత్తులతో నరికి చంపేశారు..

### మంగళూరులో హై అలర్ట్



మంగుళూరు: కర్నాటకలోని మంగుళూరులో హై అలర్ట్ ప్రకటించా రు. ఓ మర్డర్ కేసులో నిందితుడైన సుహాష్ శెట్టి అనే వ్యక్తిని అత్యంత దారుణంగా నరికి చంపారు. అయిదుగురు వ్యక్తులు కొడవల్లు, కత్తుల తో అతన్ని నరికేశారు. నడ్డి రోడ్డుపై ఈ మర్డర్ జరిగింది. సీసీటీవీ ఆ దృశ్యాలు చిక్కాయి. స్థానిక హిందుత్వ సంస్థలతో అతనికి లింకు ఉన్నట్లు తెలిసింది. అతనిపై అనేక కేసులు ఉన్నాయి. 2022 మర్డర్ కేసులో అతనునిందితుడిగా ఉన్నాడు. మహమ్మద్ ఫాజిల్ అనే వ్యక్తి మర్డర్ కేసులో సుహాష్ నిందితుడు. అయితే బీజేపీ యూత్ కార్యకర్త ప్రవీణ్ నెట్టారు హత్యకు ప్రతీకరంగా ఫాజిల్‌ను చంపి ఉంటారని భావిస్తున్నారు. సుహాష్ శెట్టిహత్య నేపథ్యంలోమంగుళూరులో పోలీసు లు నిషేధ ఆజ్ఞలు అమలు చేస్తున్నారు. భారతీయ నారిక సురక్షా సంహితలోని 163వసెక్షన్‌ను విధించారు. సిటీపోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలు గుమ్మిగూడడాన్ని నిషేధించారు. ఊరేగింపులు, నినాదాలు చేయడం, ఆయుధాలను పట్టుకెళ్లడాన్ని నిషేధించారు. సుహాష్‌ను పథకం ప్రకారమే హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అయితే ఆ మర్డర్ వెనుక ఉన్న కారణం ఇంకా తెలియరాలేదు.

## పెహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్‌లో 10 లక్షల సైబర్ దాడులు


ఢిల్లీ,:వారం రోజుల క్రితం జమ్ము కశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడితో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ఘటన తర్వాత భారత్‌లో సైబర్ దాడులు భారీగా పెరిగినట్లు తాజాగా వెల్లడైంది. దేశవ్యాప్తంగా దాదాపు 10 లక్షల డిజిటల్ దాడులు జరిగినట్లు తేలింది. ఈ విషయాన్ని మహారాష్ట్ర సైబర్ విభాగం తాజాగా వెల్లడించింది. ఈ దాడుల వెనుక పాకిస్థాన్‌తోపాటు ఇతర దేశాలకు చెందిన హ్యాకింగ్ గ్రూపుల హస్తం ఉన్నట్లు తెలిపింది. ఏప్రిల్ 22న పెహల్‌గామ్‌లో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ దాడి తర్వాత భారత్‌లో డిజిటల్ దాడులు పెరిగినట్లు మహారాష్ట్ర సైబర్ విభాగం తెలిపింది. భారత్‌లోని వివిధ వెబ్‌సైట్లు, అధికారిక పోర్టళ్లను లక్ష్యంగా చేసుకొని సైబర్ దాడులు జరిగినట్లు పేర్కొంది. ఈ దాడులు పాకిస్థాన్, మిడిల్ ఈస్ట్, ఇండోనేషియా, మొరాకో దేశాల నుంచి జరిగినట్లు వెల్లడించింది. చాలా హ్యాకింగ్ గ్రూపులు తమను తాము ఇస్లామిక్ గ్రూపులుగా చెప్పుకుంటున్నాయని.. ఇది బహుశా సైబర్ వార్ కావొచ్చని మహారాష్ట్ర సైబర్ విభాగం అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ యశస్వి యాదవ్ తెలిపారు.

# టార్గెట్ గొట్టిపాటి..



ఒంగోలు, : వైయస్సార్ కాంగ్రెస్ అధినేత ప్రకాశం జిల్లాపై దృష్టి పెట్టారు. ప్రధానంగా అద్దంకి నియోజకవర్గం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. అక్కడ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హవాకు బ్రేక్ వేయాలని చూస్తున్నారు. సమర్దుడైన నాయకుడిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా తేవాలని చూస్తున్నారు. 2029 ఎన్నికల్లో గొట్టిపాటి రవికుమార్ ను ఓడించే నేతను తేవాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్లాన్. ఈ క్రమంలో సీనియర్ నేత కరణం బలరామకృష్ణమూర్తి సేవలను వినియోగించుకోవాలని చూస్తున్నారు. ఎలాగైనా 2029లో అసెంబ్లీలో గొట్టిపాటి రవికుమార్ అడుగుపెట్టకూడదు అన్నది జగన్మోహన్ రెడ్డి ప్లాన్.అద్దంకి అంటే ముందుగా గుర్తుకొచ్చేది కరణం బలరాం. ఆ నియోజకవర్గంలో తనకంటూ ఒక ముద్ర చాటుకుంటూ వచ్చారు. కానీ గొట్టిపాటి రవికుమార్ కు బ్రేక్ వేయలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన రవికుమార్ వరుసగా ఐదు సార్లు గెలుస్తూ వచ్చారు. అద్దంకిలో అయితే నాలుగు సార్లు వరుస విజయంతో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. రెండున్నర దశాబ్దాలుగా అక్కడ రాజకీయాలను శాసిస్తున్నారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొరకరాని కొయ్యగా మారిపోయారు. అందుకే రవికుమార్ హవాకు బ్రేక్ వేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి.2004లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు గొట్టిపాటి రవికుమార్ తొలిసారిగా మార్టూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2009 పునర్విభజనతో మార్టూరు అద్దంకిగా మారింది. దీంతో గొట్టిపాటి రవికుమార్ అద్దంకికి మారాల్సి వచ్చింది. ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కరణం బలరాం పై పోటీ చేసి గెలిచారు రవికుమార్. 2014 ఎన్నికల నాటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు రవి కుమార్. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. తర్వాత తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయించారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా మూడోసారి అద్దంకి నుంచి పోటీ చేసి గెలిచారు. ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురైనా తెలుగుదేశం పార్టీలో కొనసాగారు. 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. మంత్రిగా ఎన్నికయ్యారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హనీమిరెడ్డినిబరిలో దించారు జగన్మోహన్ రెడ్డి. ఈయన వైవి సుబ్బారెడ్డి కి సన్నిహితుడు. అయితే ఓటమి తర్వాత హనీమిరెడ్డి నియోజకవర్గంలో కనిపించడం లేదు. దీంతో ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచే నాయకుడు లేకుండా పోయారు. అందుకే ఇప్పుడు సమర్థవంతుడైన నేత కోసం జగన్మోహన్ రెడ్డి అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలోనే కరణం బలరామకృష్ణకు కబురు చేశారు. అద్దంకి నియోజకవర్గ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. మొన్నటి ఎన్నికల్లో చీరాల నుంచి కరణం బలరాం కుమారుడు వెంకటేష్ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే కరణం బలరాం టిడిపిలోకి వెళ్ళిపోతారని ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే జగన్మోహన్ రెడ్డి పిలిచి బలరాం తో మాట్లాడినట్లు తెలుస్తోంది. త్వరలో అద్దంకి బాధ్యతలు బలరామకృష్ణకు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## త్వర త్వరగా ధాన్యం తరలించాలి



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి (ప్రజాక్రాంతి ) మే 2: జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మహదేవపూర్, మల్హర్ మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో కొనుగోలుకు సంబంధించి ముఖాముఖి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లను ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే పూర్తి చేయాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు వస్తున్నాయని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువ లేకుండా తక్షణవే కేటాయించిన బిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు గురిచేద్దని ఆయన సూచించారు. అకాల వర్షాలు వస్తున్నందున కొలుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని ఆయన తెలిపారు. కొనుగోలు జరిగిన తదుపరి రైతులకు బాధ్యత లేదని కొనుగోలు కేంద్రాలు ఇన్ చార్జీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతు చిక్కని కమల వ్యూహం




ఏలూరు, : ఇతర రాష్ట్రాలతో పోలిస్తే భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కొత్త పంథాను ఎంచుకుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. అంతే కాదు వారికి పదవులను కేటాయించడంలోనూ ముందుంటున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ లోమాత్రం పూర్తి భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటుంది. గత కొన్నేళ్ల నుంచి బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో తీసుకున్న నిర్ణయాలను పరిశీలిస్తే పట్టు బిగించుకోవడానికి, పార్టీ బలోపేతానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అంతే కాకుండా పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని బలమైన సంకేతాలను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం క్యాడర్ లోకి పంపే ప్రయత్నం చేస్తుంది. సీనియర్ నేతలను కూడా పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులను కట్టబెడుతుండటం చర్చనీయాంశమైంది. పొరుగు రాష్ట్రమైన తెలంగాణను తీసుకుంటే అక్కడ ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు ఇచ్చారు. డీకే అరుణ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసి వచ్చినప్పటికీ ఆమెకు పార్టీ ఉపాధ్యక్షురాలిగా నియమించడమే కాకుండా తర్వాత పార్లమెంటు టిక్కెట్ కూడా ఇచ్చారు. అలాగే కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కూడా ఎంపీ సీటును కేటాయించారు. అదే మాదిరిగా టీఆర్ఎస్ లో సుదీర్ఘకాలం ఉండి వచ్చిన ఈటల రాజేందర్ కు కూడా ప్రాధాన్యత ఇస్తూ పార్లమెంటుకు ఎన్నికయ్యేలా చర్యలు తీసుకుంది. కాకపోతే తెలంగాణలోనూ కేంద్ర మంత్రి పదవులు మాత్రం పార్టీని నమ్ముకున్న వారికే ఇచ్చింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తొలి నుంచి బీజేపీలో కిందిస్థాయి నుంచి పనిచేసి వచ్చిన వారికి అవకాశం కల్పించింది. రాజ్యసభ స్థానం కూడా సుదీర్ఘకాలం పార్టీ కోసం పనిచేసిన లక్ష్మణ్ కు ఇచ్చింది. తమిళనాడులో కూడా అన్నాడీఎంకే నుంచి వచ్చిన నేతకు పార్టీ పగ్గాలు అప్పగించింది. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ లోనూ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన పురంద్రీశ్వరికి, కన్నా లక్ష్మీనారాయణకు పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఇక మంత్రి పదవుల విషయానికి వచ్చే సరికి పార్టీలో కొత్తగా చేరిన వారికి కాకుండా బీజేపీ సిద్ధాంతాలను నమ్మిన వారికి అందలం ఎక్కించారు. రాష్ట్ర మంత్రిగా సత్యకుమార్ యాదవ్ ను ఎంపిక చేశారు. అలాగే కేంద్ర మంత్రి పదవి కూడా నరసాపురం నుంచి తొలి సారి ఎన్నికైన భూపతి రాజు శ్రీనివాసవర్మను ఎంపిక చేశారు. ఈ నిర్ణయాలన్నీ పార్టీ క్యాడర్ లో ఉత్సాహం నింపగా కూటమి లోని మిత్ర పక్షాలే ఒకింత ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న... తాజాగా విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంలో జరుగుతున్న ఉప ఎన్నికకు సంబంధించి కూడా ఎవరికీ తెలియని పేరున్న నేతను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడిగా నేడు బీజేపీకి చెందిన పాక వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. భీమవరానికి చెందిన పాక వెంకట సత్యనారాయణను అనూహ్యంగా బీజేపీ ఎంపిక చేసింది. పాక వెంకట సత్యనారాయణ బీజేపీ క్రమశిక్షణ సంఘం కమిటీ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఆయనను ఎంపిక చేయడంతో బీజేపీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన వారికి పదవులు ఇస్తున్నట్లయింది. పాక వెంకట సత్యానారాయణ ఎంపిక తో బీజేపీ స్ట్రాటజీఏందో అర్థమవుతుంది. బీజేపీ చాలా ముందు చూపుతో ఇలా వ్యవహరిస్తుందన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.


# ఛలో అమరావతి

నరసాపురం: ప్రధాని మోదీ సహకారంతో రాజధాని లేని రాష్ట్రానికి అమరావతిని రాష్ట్ర రాజధానిగా అన్ని హంగులతో నిర్మిస్తామని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం , మొగల్తూరు మండలం ముత్యాలపల్లి నుంచి బయలుదేరిన మోడీ బహిరంగ సభకు అమరావతి వెళుతున్న వాహనాలకు ఆయన జెండా ఊపారు. అనంతరం నాయకర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్ళిందన్నారు. జగన్ హయాంలో అమరావతిలో కనీసం ఒక పని కూడా చేపట్టలేదన్నారు. నియోజవర్గం నుంచి ప్రజలు వేల సంఖ్య లో స్వచ్ఛందంగా తరలి వెళ్లారన్నారు ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షులు కొల్లాటి గోపి, నరసాపురం మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నరసాపురం పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు జక్కం శ్రీమన్నారాయణ , జనసేన నాయకులు బందెల రవీంద్ర , నాని జనసేన ,టిడిపి నాయకులు ,బిజెపి నాయకులు పాల్గొన్నారు

ప్రధాని మోదీ సహకారంతో రాజధాని లేని రాష్ట్రానికి అమరావతిని రాష్ట్ర రాజధానిగా అన్ని హంగులతో నిర్మిస్తామని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం , మొగల్తూరు మండలం ముత్యాలపల్లి నుంచి బయలుదేరిన మోడీ బహిరంగ సభకు అమరావతి వెళుతున్న వాహనాలకు ఆయన జెండా ఊపారు. అనంతరం నాయకర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్ళిందన్నారు. జగన్ హయాంలో అమరావతిలో కనీసం ఒక పని కూడా చేపట్టలేదన్నారు. నియోజవర్గం నుంచి ప్రజలు వేల సంఖ్య లో స్వచ్ఛందంగా తరలి వెళ్లారన్నారు ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షులు కొల్లాటి గోపి, నరసాపురం మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నరసాపురం పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు జక్కం శ్రీమన్నారాయణ , జనసేన నాయకులు బందెల రవీంద్ర , నాని జనసేన ,టిడిపి నాయకులు ,బిజెపి నాయకులు పాల్గొన్నారు

# కొత్త డీజీపీ ఎవరు


## రేసులో ఆరుగురు.. తెరపైకి సౌమ్య మిశ్రా




హైదరాబాద్, మే2,: ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు తదుపరి బాస్ ఎవరు? అనే చర్చ మొదలైంది. ఈ ఏడాది సెప్టెంబర్ 6వ తేదీతో డీజీపీ డా.జితేందర్ పదవీకాలం ముగుస్తుండటంతో ఆయన తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనేది ఆసక్తికరంగా మారింది.దీని కోసం ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 7 మంది ఐపీఎస్ అధికారులతో ప్యానెల్ లిస్ట్‌ను సిద్ధం చేసినట్టు సమాచారం. జాబితాను యూపీఎస్సీకి సిఫారసు చేసిందని తెలుస్తోంది. ఈ లిస్ట్ నుంచి యూపీఎస్సీ ముగ్గురు అధికారుల పేర్లను సిఫారసు చేస్తుంది.వారిలో ఒకరిని రాష్ట్ర ప్రభుత్వం డీజీపీగా నియమించే అవకాశం ఉంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిన సీనియర్ ఐపీఎస్ అధికారుల్లో తెలంగాణకు తర్వాత డీజీపీ ఎవరు కాబోతున్నారనే అంశంపై స్పష్టత వస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిన ప్యానెల్ లిస్టులో 1990 బ్యాచ్‌కు చెందిన రవిగుప్తా, 1991బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్, 1994 బ్యాచ్‌కు చెందిన ఆప్టే వినాయక్ ప్రభాకర్, కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, బీ శివధర్‌రెడ్డి, డా. సౌమ్యమిశ్రా, శిఖా గోయల్ ఉన్నట్టు తెలుస్తోంది. కొత్త డీజీపీ నియామకంలో సీనియా రిటీకి ప్రాధాన్యం ఇవ్వనున్నారు.అయితే రవి గుప్తా, సీవీ ఆనంద్, బీ శివధర్‌రెడ్డి, సౌమ్యమిశ్రా పేర్లు ప్రముఖంగా వినిపిస్తు న్నాయి. రవి గుప్తా ప్రస్తుతం హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్నారు. ఆయన గతంలో 2023 డిసెంబర్ నుంచి 2024 జూలై వరకు డీజీపీగా కూడా పనిచేశారు. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్న శివధర్‌రెడ్డి వచ్చే ఏడాది ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారు.సీవీ ఆనంద్ ప్రస్తుతం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్నారు. సీవీ ఆనంద్ 2028 జూన్‌లో రిటైర్ కానున్నారు. సౌమ్య మిశ్రా, శిఖా గోయల్‌తో పాటు ఏడీజీలు మహేశ్ మురళీధర్ భగవత్, సజ్జనార్, స్టీఫెన్ రవీంద్ర పేర్లు కూడా వినిపిస్తున్నాయి. తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభు త్వం డీజీ కేడర్‌లోని సీనియర్ ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపా ల్సి ఉంటుంది. యూపీఎస్సీ ముగ్గు రు అధికారుల ప్యానెల్‌ను సిఫారసు చేస్తుంది. వారిలో ఒకరిని డీజీపీగా నియమించాలి. డీజీపీగా నియమితులయ్యే అధికారికి కనీ సం 30 ఏళ్ల సర్వీసు ఉండాలి. డీజీ లేదా ఏడీజీ ర్యాంక్ కలిగి ఉండాలి. కనీసం ఆరు నెలల సర్వీసు మిగిలి ఉండాలి.నియామకంపై సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరిలో ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ సూ ర్యకాంత్, జస్టిస్ దీపాంకర్‌దత్తా, జస్టిస్ ఉజ్జల్‌భుయాన్‌తో కూడిన బెంచ్ కీలక తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తెలంగాణకు డీజీపీగా ఉన్న జితేందర్ పదవీ కాలం సెప్టెంబర్ 6న ముగుస్తుంది.అందులో భా గంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీ నియామకానికి రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచా రం. రవిగుప్తా, బీ శివధర్‌రెడ్డిలతో పోలిస్తే సీవీ ఆనంద్, ఆప్టే వినాయక్ ప్రభాకర్, సౌమ్య మిశ్రా, శిఖా గోయల్‌లకు ఎక్కు వ పదవీ కాలం ఉండటంతో రాష్ట్ర ప్రభు త్వం ఎవరిని తెలంగాణ కు కొత్త డీజీపీగా నియమిస్తుందో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# మామిడి ధర దిగ్గోత

## విక్రయానికి దళారులపైనే ఆధారం
## దిగుబడి కూడా తగ్గుదల



విజయనగరం ప్రతినిధి : ఈ ఏడాది మామిడి దిగుబడి తగ్గిపోయింది. మరోవైపు స్థానికంగా ప్రత్యేక మార్కెట్ సదుపాయం లేకపోవడంతో పూర్తిగా దళారులపై ఆధారపడాల్సి వస్తుండడంతో సరైన ధర లభించడం లేదని మామిడి రైతులు, లీజుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8.55 లక్షల ఎకరాల్లో మామిడి సాగవుతోంది. ఇందులో ఉమ్మడి చిత్తూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉండగా,, ఉమ్మడి విజయనగరం జిల్లా సుమారు లక్షా 25 వేల ఎకరాల్లో సాగుతో తృతీయ స్థానంలో నిలిచింది. ఈ ప్రాంతంలో చాలామంది చిన్నరైతులే ఉన్నారు. మామిడి మార్కెట్‌పై అవగాహన ఉన్న రైతులు మిగిలిన రైతుల వద్ద లీజుకు తీసుకుని సాగు చేస్తున్నారు. మధురమైన బంగినపల్లి, నోరూరించే సువర్ణరేఖ, చెరుకు రసాలు, పనుకులు వంటి ఎన్నో రకాల మామిడి పండ్లకు విజయనగరం ప్రసిద్ధి. ఉమ్మడి విజయనగరం జిల్లా భౌగోళికంగా చిన్నదైనప్పటికీ మామిడి సాగులో మాత్రం రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. ఇక్కడి భూసారాన్ని బట్టి ఎకరాకు 8 నుంచి 10 టన్నుల వరకు దిగుబడి రావాలి. గతేడాది 6 నుంచి 8 టన్నుట వరకూ వచ్చింది. ఈ ఏడాది 5 నుంచి 6 టన్నులు మాత్రమే వస్తోందని రైతులు చెప్తున్నారు..అధికారిక లెక్కల ప్రకారం పనుకులు కోత ఇప్పటికే 80 శాతం పూర్తి అయింది. మిగిలిన రకాల మామిడి కాయల కోత ముమ్మరంగా సాగుతోంది. సువర్ణ రేఖ 50 శాతం, కలెక్టర్ 40 శాతం, బంగినపల్లి 20 శాతం కోతలు పూర్తయ్యాయి.

పూత దశలోనే దెబ్బ: రకాన్ని బట్టి రెండు నుంచి నాలుగు దశల్లో పూతకు వస్తాయి. డిసెంబర్‌లో సాధారణ వర్షపాతం 4.1 మిల్లీమీటర్లు కాగా, 151 మిల్లీమీటర్లు నమోదైంది. అధిక వర్షపాతం, జనవరి, ఫిబ్రవరిలో పొగమంచు, రాత్రి పూట ఉష్ణోగ్రత బాగా తగ్గడంతో పూత సరిగా నిలబడలేదని రైతులు, అధికారులు చెబుతున్నారు. పిందె కట్టే సమయంలో తామర పురుగు, బూడిద తెగులు తేనెమంచుపురుగు ఉధృతి ఎక్కువగా ఉంది. దీంతో, దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది.

మార్కెట్ సదుపాయం లేక అవస్థలు: ఈ ప్రాంత మామిడి ఎంతో రుచికరంగా ఉండడంతో ఇక్కడి నుంచి కోల్‌కత్తా, ఢిల్లీ, ముంబయి, చెన్నై, రూర్కెలా, రారుపూర్ వంటి మహానగరాలకు రైళ్ల ద్వారా ఎగుమతి అవుతుంటాయి. స్థానికంగా ప్రభుత్వం తరపున మార్కెట్ సదుపాయం లేకపోవడంతో ఇక్కడి మామిడి రైతులు పూర్తిగా దళారులపై ఆధారపడాల్సి వస్తోంది. దీన్ని అధిగమించేందుకు విజయనగరం శివార్లో రైల్వే ట్రాక్‌కు ఆనుకుని మూడు దశాబ్దాల క్రితం ప్రత్యేకంగా మామిడి మార్కెట్ యార్డు నిర్మించినప్పటికీ రాజకీయ చిత్తశుద్ధి లేకపోవడం వల్ల నిరుపయోగంగా మారింది.ధర విషయంలోనూ నిరాశే: ఉత్పత్తి తగ్గినప్పుడు ధర, డిమాండ్ పెరగడం సహజం. కానీ, మార్కెట్ సదుపాయం లేకపోవడం వల్ల దళారులు నిర్ణయించిందే ధర అన్నట్టుగా ఉంది. గతేడాది టన్ను రూ.80 వేల పలికిన సువర్ణరేఖ ధర ఈ ఏడాది రూ.60 వేల నుంచి రూ.70 వేలకు మించి కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కోత దశకు చేరిన బంగినపల్లి టన్ను రూ.లక్ష నుంచి రూ.1.20 లక్షల వరకు ఉంది. గతేడాది రూ.1.20 లక్షల నుంచి 1.40 లక్షల వరకూ పలికింది. దాదాపు ఈ రకాలన్నీ ఢిల్లీ, కోల్‌కత్తా, రారుపూర్ తదితర మార్కెట్లలో 15 శాతం నుంచి 20 శాతం వరకు ఎక్కవ ధరలే పలుకుతున్నాయి.

# కాలుష్యం వెదజల్లుతున్న రెడీమిక్స్ ప్లాంట్

రంగారెడ్డి మే 2,: ఎలాంటి ప్రభుత్వ అమతి లేకుండా కాలుష్యం వెదజల్లే రెడీమిక్స్ ప్లాంట్ కొనసాగుతుంది. ఇటీవలనే పొంచి ఉన్న కాలుష్యం... రోగాల బారిన ప్రజలని లో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి రెడ్‌మిక్స్ ప్లాంట్‌కు నోటీసులు జారీ చేశారు. కానీ ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో స్థానికులు రెడ్ మిక్స్ ప్లాంట్ పై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా రు. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మండల పరిధి లోని నర్కూడ గ్రామంలో గత కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా రెడీమిక్స్ ప్లాంటు కొనసాగుతోంది. 111 జీవో పరిధిలో నిర్వహిస్తున్న ఈ ప్లాంట్ కారణంగా నిత్యం తీవ్రమైన కాలుష్యం వెదజల్లుతుంది.దీంతో స్థానికులు పలుసార్లు పంచాయితీ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు తమ సమస్యను వెళ్లిబుచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి ప్రచురితమైంది. దీంతో దీంతో అధికారులు స్పందించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్కూడ గ్రామపంచాయతీ కార్యదర్శి వజ్ర లింగం సదరు రెడీమిక్స్ ప్లాంటు నిర్వాహకులకు ఎంపీడీవో మున్నీ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశారు. రెడీమిక్స్ ప్లాంట్ నిర్వహణకు ఉన్న పత్రాలు, ఇతరత్రా అనుమతులను మూడు రోజుల్లో మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని అందులో పేర్కొన్నారు.కానీ గడువు దాటినా సదరు రెడీమిక్స్ ప్లాంట్ నిర్వాహకులు ఇప్పటివరకు తమ ప్లాంట్ కు సం బంధించి ఎలాంటి అనుమతి పత్రాలు అందజేయకపోవడం విడ్డూరం. అసలు 111 జీవో పరిధిలో ఉన్న నర్కూడ గ్రామంలో రెడీ మిక్స్ ప్లాంట్ నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవు. ప్లాంటు నిర్వహణ వల్ల ప్రతినిత్యం తీవ్ర వాయు కాలుష్యం,దుమ్ముధూళి రావడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కాలు ష్యం పంటల దిగుబడి పై కూడా ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటై న రెడ్ మిక్స్ ప్లాంట్ పై అధికారు లు చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రెడీమిక్స్ ప్లాంట్ కు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేశాం. ఈ విషయం ఇటీవల నా దృష్టికి వచ్చింది. రెడీమిక్స్ ప్లాంట్ కు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామంటున్నారు అధికారులు.

## మితిమీరిన వీధి కుక్కల దాడులు!



ఇటీవల వెలువడిన ఒక సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సంభవించే రేబిస్ మరణాల్లో 36 శాతం మన దేశం నుంచే ఉంటుండటం ఆలోచించాల్సిన విషయం. అంతేకాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఓ ) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఈ వీధికుక్కల కాటు వల్ల ఏటా 18 వేల నుంచి 20 వేల మరణాలు సంభవిస్తుండటం, 30 నుంచి 60 శాతం మృతుల్లో అభం శుభం తెలియని చిన్నారులు ఎక్కువగా ఉంటుండటం మానవత్వం వున్న ప్రతి ఒక్కరి హృదయాలను తీవ్రంగా కలిచివేసే విషయం. అదేవిధంగా యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్-2001 ప్రకారం ఈ వీధి కుక్కల జనాభాను తగ్గించడానికి వాటికి స్టెరిలైజేషన్ టీకాలు వేయాల్సి ఉంటుంది. అయితే చాలా రాష్ట్రాల్లో నిధుల కొరతతో వీటికి టీకాలు వేయడంలో విఫలం అవుతుండటం ప్రజల పాలిట శాపంగా మారి, ఈ వీధి కుక్కల దాడులు వల్ల ప్రజల అమూల్యమైన ప్రాణాలకు ఏ మాత్రం గ్యారంటీ లేకుండా పోతోంది. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఈ వీధి కుక్కల కాటు నుంచి దేశ ప్రజానీకానికి విముక్తి కలిగించాలంటే తక్షణమే మన కేంద్ర ప్రభుత్వం వారు యుద్ధ ప్రాతిపదికన కదలాలి. సంబంధిత శాఖ వారికి ఈ వీధి కుక్కల దాడులను అరికట్టే చర్యలకు పూనుకునేలా సిఫారసు చేయాలి. లేకపోతే ప్రతి ఏడాది వేలాది మంది విలువైన ప్రాణాలు ఈ వీధికుక్కల కాటు వల్ల అనంత వాయువుల్లో కలిసిపోతాయి. వీధి కుక్కల దాడుల విషయంలో తస్మాత్ జాగ్రత్త!

# కులగణనపై క్రెడిట్ వార్...

హైదరాబాద్, మే 2, : కేంద్ర ప్రభుత్వం తదుపరి జనాభా లెక్కల్లో కులాల గణనను కూడా నమోదు చేస్తామని ప్రకటించిన మరుసటి రోజు, ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం వెలుపల ఒక పోస్టర్ వెలసింది. ఈ నిర్ణయం తీసుకునేలా నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసిన ఘనత కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకే చెందుతుందని ఆ పోస్టర్ పేర్కొంది. కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ బివి ఏర్పాటు చేసిన ఈ పోస్టర్‌లో రాహుల్ గాంధీ ఫోటో ఉంది. దేశంలో కుల గణన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది సమాజంలోని వెనుకబడిన వర్గాలను అభివృద్ధి చేయడానికి మరింత సానుకూల చర్యలకు మార్గం సుగమం చేస్తుందని ఆయన నొక్కి మరీ చెప్పారు.నిర్ణయం తీసుకునేలా కేంద్రాన్ని ఒత్తిడి చేసింది తమ కుల గణన డిమాండేనని కాంగ్రెస్ చెబుతుండగా, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాలు కుల గణనను ఎప్పుడూ వ్యతిరేకించాయని, ఆ పార్టీ ఈ అంశాన్ని రాజకీయ సాధనంగా మాత్రమే ఉపయోగించిందని బీజేపీ పేర్కొంటుంది.ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ.. “మోదీ జీ కుల గణన చేయవలసి ఉంటుందని మేము చెప్పాము. మేము దానిని చేయిస్తాము. ఇది మా దృష్టి ప్రభుత్వం పారదర్శకమైన కుల గణనను చేస్తుందని నమ్ముతున్నాము. దేశంలోని సంస్థలు, అధికార నిర్మాణంలో ఏ వర్గాలకు ఎంత భాగస్వామ్యం ఉందో అందరికీ తెలుసు” అని అన్నారుదీని కోసం ఒత్తిడి చేస్తూనే ఉన్న వ్యక్తులు, సంస్థలను రాహుల్ గాంధీ అభినందించారు. వారి గురించి గర్వపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌ను ప్రతిఘటిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది తప్పుడు క్రెడిట్‌ను పొందుతున్నారని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ కుల ఆధారిత రిజర్వేషన్‌కు తీవ్ర వ్యతిరేకి అని దేశప్రజలు తెలుసుకోవాలన్నారు. ఆ తర్వాత ఇందిరా గాంధీ ప్రభుత్వం ఈ అంశాన్ని వెనక్కి నెట్టిందని ఆయన తెలిపారు.కుల గణన అంశం చాలా కాలంగా రాజకీయ చర్చనీయాంశంగా ఉంది. మొత్తానికి కుల గణన విషయంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య రాజకీయ పోరాటం తీవ్రంగా ఉంది. రాహుల్ గాంధీ దీనిని తమ విజయంగా చెప్పుకుంటున్నారు. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది. నెహ్రూ, ఇందిరా గాంధీల కాలంలో దీనిని వ్యతిరేకించినట్లు బీజేపీ చెబుతోంది. మండల్ కమిషన్ నివేదికను అమలు చేసినప్పుడు బీజేపీ మద్దతు ఇచ్చిందని ధర్మేంద్ర ప్రధాన్ గుర్తు చేశారు. బీజేపీ మాత్రం కాంగ్రెస్ దీనిని రాజకీయ సాధనంగా వాడుకుంటోందని ఆరోపిస్తోంది. ఈ అంశంపై ప్రజల స్పందన కూడా భిన్నంగా ఉంది. కొందరు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు బీజేపీ వాదనను సమర్థిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ అంశం ప్రధాన ప్రచారాస్త్రంగా మారే అవకాశం ఉంది.

# బందరుపోర్టు నిర్మాణంలో తీవ్ర జాప్యం!



కృష్ణా : కృష్ణా జిల్లాలో కీలక అభివృద్ధి ప్రాజెక్టులైన బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని కాంట్రాక్టు సంస్థలు తీవ్ర జాప్యం చేస్తున్నాయి. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా, ఆచరణలో నత్తనడకన సాగుతున్నాయి. 49 నెలల్లో ఒప్పంద గడువును రెండుసార్లు పెంచినా ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు 69 శాతం మాత్రమే పూర్తయ్యాయి. మరో ఐదు నెలల్లో ఒప్పంద గడువు ముగుస్తున్నా పోర్టు నిర్మాణ పనులు 33 శాతం మాత్రమే జరిగాయి. నిర్మాణాలు సంక్లిష్టంగా మారడంతోనే ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయని కాంట్రాక్టు సంస్థలు వంకలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మరో ఏడాదిలో రెండు ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు ఏ మేరకు ఆచరణకు వస్తాయన్నది చర్చనీయాంశమైంది. రూ.421.17 కోట్ల బందరు ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఎపి మారిటైం బోర్డుతో హైదరాబాద్‌కు చెందిన ఎంఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. పది మీటర్ల పొడవైన 300 పడవలు, 15 మీటర్ల పొడవైన 200 పడవలు, 24 మీటర్ల పొడవైన టూనా లాంగ్ లైనర్ 50 పడవలు ఈ హార్బర్‌లో ఉంచేందుకు వీలుగా నిర్మాణ పనులు చేపట్టారు. ఇందుకు అవసరమైన జట్టీలు, వేట పడవలపై వెళ్లే మత్స్యకారులు, వారి వద్ద ఉండే వేట పరికరాలు, బోట్ల రిపేరు, మత్స్యసంపద వేలం గొడౌన్లు వంటికి ఈ ప్రాజెక్టు పూర్తయితే మత్స్యకారులకు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం వంద పడవల ద్వారా రూ.20 కోట్ల విలువైన మత్స్య సంపద అందుబాటులోకి వస్తుండగా, ఆధునిక హార్బర్ పూర్తయితే సంపద ఉత్పత్తి రూ.200 కోట్లకు పెరుగుతుందని చెప్తున్నారు. 3,300 మంది మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని అంచనా వేశారు. కాంట్రాక్టు సంస్థ ఒప్పందం ప్రకారం 2021 మార్చి 18న పనులు ప్రారంభించి 2023 మార్చి 3 నాటికి 24 నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేయాల్సి ఉంది. తర్వాత 2024 సెప్టెంబర్ 17 వరకు 19 నెలలు గడువు పొడిగించారు. ఇప్పటికి రూ.270 కోట్ల విలువైన 64.12 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. నార్త్ బ్రేక్ వాటర్ 1150 మీటర్లు, సౌత్ బ్రేక్ వాటర్ 1240 మీటర్ల వద్ద బండరాళ్లు ఎన్ని వేసినా ఊబిలోకి వెళ్లిపోతున్నాయి. ఈ డిజైన్‌లో మార్పులకు ఐఐటి చెన్నైకు కాంట్రాక్టు సంస్థ ఇంజనీర్లు నివేదిక పంపారు. ఆయా ప్రాంతాల్లో బ్రేక్ వాటర్ మినహాయింపు డిజైన్ల కోసం చెన్నై ఐఐటి ఆమోదం రాగానే మిగిలిన రూ.151.17 కోట్ల విలువైన 35.88 శాతం పనులు పూర్తికి మరోసారి ప్రభుత్వం గడువు పొడించాల్సి ఉంటుందని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు.

పోర్టు నిర్మాణం ఇలా: బందరు పోర్టు నిర్మాణం పూర్తయితే అనుబంధంగా వందలాది పరిశ్రమలు ఏర్పాటవుతాయని, వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ప్రభుత్వం ఊరిస్తోంది. 2023 మేలో ఈ పోర్టులో మొదటి దశలో నాలుగు బెర్తుల నిర్మాణాన్ని మెగా ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్ సంస్థ మొదలెట్టింది. 30 నెలల్లో అంటే 2025 అక్టోబర్ నెలాఖరుకు ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలి. రూ.3,669 కోట్ల విలువైన వర్కులకుగానూ 25 నెలల్లో రూ.1200 కోట్ల విలువైన 32.72 శాతం పనులను మాత్రమే పూర్తయ్యాయి. 67.28 శాతం పనులు చేయాల్సి ఉంది. దేశంలోని పోర్టుల్లోనూ 40 నుంచి 45 మీటర్ల లోతు నుంచి బెర్త్ ఫైల్స్ (పిల్లర్లు) నిర్మించారని, బందరు పోర్టు నిర్మాణ ప్రాంతంలో బురద మట్టి ఎక్కువ లోతు ఉండడంతో 60 మీటర్ల లోతు నుంచి వాటిని ఏర్పాటు చేయాల్సి రావడంతో ఆలస్యం అవుతోందని, దీనికి తోడు చెన్నైకు చెందిన రైట్స్ కన్సల్టెన్సీ డిజైన్లు రూపకల్పనలో ఆలస్యం చేయడం ఒక సమస్యగా మారిందని కాంట్రాక్టు సంస్థ చెబుతోంది.

పూర్తయ్యేదెప్పుడో?: 2026 జూన్‌లోపుగానే రెండు ప్రాజెక్టులను అందుబాటు లోకి తీసుకొస్తామని ప్రభుత్వం చెబుతోంది. కాంట్రాక్టు సంస్థలు మాత్రం తమకు ఎదురవుతున్న సమస్యలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు ప్రాజెక్టులు ఏ మేరకు అందుబాటులోకి వస్తాయో వేచి చూడాల్సిందే.

## బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి ఆత్మహత్య
## అప్పులు తీర్చే స్థోమత లేక బలవన్మరణం

విశాఖపట్టణం,మే2 :బెట్టింగ్ యాప్‌లు ప్రాణాలు తీస్తూనే ఉన్నాయి.. బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పెట్టి సంపాదిస్తామన్న ఆశతో వాటి మోజులో పడి.. ఉన్న డబ్బునంతా పోగొట్టు-కోవడమే కాదు.. అప్పులు చేసి మరి బెట్టింగ్‌లు పెట్టి.. చివరకు లక్షల్లో అప్పులు కావడం.. తీర్చే స్తోమత కూడా లేకుపోవడంతో.. ప్రాణాలు తీసుకుంటున్నారు ఎంతో మంది యువకులు.. తాజాగా, బెట్టింగ్ యాప్ లకు విశాఖపట్నంలో మరో యువకుడు బలి అయ్యాడు..ద్వారక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. స్థానికంగా లాడ్జిలో పనిచేస్తున్న పవన్ అనే యువకుడు.. బెట్టింగ్ కి బానిసగా మారిపోయాడు.. బెట్టింగ్‌తో డబ్బులు సంపాదించవచ్చు అనే ఆశతో.. ఉన్న డబ్బులు పెట్టడమే కాదు..తన దగ్గర సొమ్ము అంతా అయిపోయిన తర్వాత.. అనేక చోట్ల అప్పులు చేసి మరీ బెట్టింగ్ వేశాడు.. అప్పులు ఇచ్చినవారి నుంచి ఒత్తిళ్లు ఓవైపు.. బెట్టింగ్‌లో డబ్బులు అన్నీ పోవడం మరోవైపు.. తీవ్రమనస్తాపానికి గురైన పవన్.. చివరకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు.. కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు.. అయితే, బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టు-కుని అప్పులు పాలైన యువకుడు.. మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్టు-గా పోలీసులు చెబుతున్నారు.. బెట్టింగ్ యాప్స్ జోలికి పోవద్దు.. మీ జీవితాన్ని, కుటు-ంబాన్ని నాశనం చేసుకోవద్దు.. ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని పోలీసులు సూచిస్తున్నారు.

జననినాదం

# వాఘా సరిహద్దును తిరిగి తెరిచిన పాకిస్థాన్



అట్టారీ- వాఘా బార్డర్ ను పాకిస్థాన్ తిరిగి తెరిచింది. భారత్ నుంచి వస్తున్న తమ పౌరులు స్వదేశంలోకి వచ్చేందుకు వీలు కల్పిస్తూ వాఘా సరిహద్దు వద్ద గేట్లను శుక్రవారం ఉదయం ఓపెన్ చేసింది. దీంతో బార్డర్‌లో చిక్కుకుపోయిన చాలా మంది పాక్ జాతీయులు ఇవాళ ఉదయం తమ దేశంలోకి అడుగుపెట్టారు. పెహల్‌గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో తాత్కాలిక వీసాపై ఉన్న పౌరులు తమ దేశాలకు వెళ్లిపోవాలంటూ రెండు దేశాలూ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దానికి డెడ్‌లైన్ కూడా విధించాయి. ఆ గడువు ముగియడంతో పాకిస్థాన్ గురువారం ఉదయం 8 గంటలకు సరిహద్దును మూసివేసింది. ఈ సరిహద్దు వద్ద పాకిస్థాన్ పౌరులు తమ దేశంలోకి వెళ్లేందుకు వేచి చూస్తుండగానే కౌంటర్లను మూసివేసింది. వారిని తమ దేశంలోకి అనుమతించబోమని పేర్కొంది. దీంతో డజన్ల కొద్దీ పాక్ పౌరులు ఆ సరిహద్దు వద్దనే నిలిచిపోయారు. దీంతో తాము అసలు ఏ దేశానికి చెందిన వారిమో తెలియక మహిళలు, వృద్ధులు, పిల్లలు తలదాచుకునే ప్రదేశం కూడా లేక, ఆకలితో అల్లాడారు. పాకిస్థాన్ చర్యపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. తమ సొంత పౌరులను దేశంలోకి రానీయకపోవడమే మిటని మండిపడుతున్నారు. అయితే పాకిస్థాన్ వైఖరికి విరుద్ధంగా, భారత ప్రభుత్వం తదుపరి నోటీస్ జారీ చేసేవరకు అటారీ-వాఘా సరిహద్దు ద్వారా పాకిస్థాన్ పౌరులు స్వదేశానికి తిరిగి వెళ్లడానికి అంగీకరించింది. ఈ నేపథ్యంలో తాజాగా సరిహద్దును పాక్ తెరిచి.. తమ పౌరులను స్వదేశంలోకి వచ్చేందుకు వీలు కల్పించింది.

# రామగుండం లో పరిపాలన గాడి తప్పింది

## రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



గోదావరిఖని:రామగుండం లో పరిపాలన గాడి తప్పిందని, అధికార పార్టీ నేతలు ప్రభుత్వ అధికారులను బెదిరించడం విడ్డూరంగా ఉందని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మళ్ళీ జాఫర్ జమానా కానవస్తుందనీ రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామగుండంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ ఇక్కడి నుండి పంపించే ప్రయత్నం చేస్తున్నారని, మీడియాకు కూడా రక్షణ కరువైందని అన్నారు. ఇటీవల అంతర్గం మండల తహసీల్దార్ మీద కాంగ్రెస్ నాయకుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి పంపించడం జరిగిందని, ఒక ప్రైవేట్ ఆసుపత్రి తనిఖీకి వచ్చిన డిఎంహెచ్ఓ అధికారిని కాంగ్రెస్ నాయకుడు బెదిరించడం సరైంది కాదన్నారు. గత 5 సంవత్సరాల కాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వైద్యులకు తాము అండగా నిలిచామని గుర్తు చేశారు. గతంలో పిల్లల వైద్యులు దాడి చేయించి ఇక్కడ నుండి వెళ్లగొట్టిన చరిత్ర ఉన్న రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే అయిన తర్వాత మెడికల్ హబ్ అంటూ, డాక్టర్లకు అండగా ఉంటానని మాట్లాడటం దయ్యాలు వేదాల వల్లించడంలా ఉందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత కలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి ద్వారా మెడికల్ కళాశాల ఏర్పాటు చేయించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. ఈ మెడికల్ కళాశాల ద్వారా వెల మంది పేదలు నిత్యం ఉచితంగా వైద్యం పోందుతున్నరని అన్నారు. ఇప్పటికైన రామగుండం ఎమ్మెల్యే పాలనపై దృష్టి సారించాలని, అధికారులను బెదిరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో రామగుండం మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు, మాజీ కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, గాధం విజయ, నడిపెల్లి మురళీధర్ రావు, ముద్దసాని సంధ్యారెడ్డి రెడ్డి,నూతి తిరుపతి, పిల్లి రమేష్ జక్కుల తిరుపతి, సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ గుర్రం పద్మ, రత్నాకర్, కిరణ్ జీ, నీరటి శ్రీనివాస్,దొమ్మేటి వాసు కర్రీ ఓదేలు ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియం బ్రోచర్ ఆవిష్కరణ



పెద్దపల్లి ప్రతినిధి: పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం టెక్నోస్పార్క్ 2%ఎ%25 కార్యక్రమ బ్రోచర్ ను అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ తమ కళాశాల ఆధ్వర్యంలో జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం టెక్నో స్పార్క్-25 కార్యక్రమం ఈ నెల 6న నిర్వహిస్తున్నామని. ఈ కార్యక్రమంలో తమ కళాశాలలోని అన్ని విభాగాలు కలిసి టెక్నికల్ సింపోసియం నిర్వహిస్తూ జాతీయస్థాయి రాష్ట్రస్థాయి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు వారి ప్రతిభను కనబరచడానికి ప్లాట్ ఫారం దోహదపడుతుందన్నారు. అన్ని విభాగాలకు సంబంధించి న విద్యార్థులలో నైపుణ్యత వెలికి తీసేలా కార్యక్రమాలు పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్, ప్రాజెక్ట్స్ ఎక్స్పో, జస్ట్ మినిట్, థీమ్ డాన్స్, షార్ట్ ఫిలిమ్స్ ,ఫన్ గేమ్స్, సింగింగ్ , ఫోటోగ్రఫీ పెయింటింగ్, రీల్స్, స్టాండప్ కామెడీ వంటి వాటిని రూపొందించి అందులో పాల్గొన్న విద్యార్థులకు గెలుపొందిన వారికి ఆకర్షనీయమైన నగదు బహుమతి అందజేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ,ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఏవో సురేష్, రాజిరెడ్డి, విభాగ అధిపతులు డాక్టర్ నటరాజన్, స్వాతి, ప్రభాకర్, డాక్టర్ ఆరిఫ్, పద్మిని, చొప్పరి, వంశీ చందు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లింట విషాదం

సత్తుపల్లి : పెళ్లింట విషాదం నెలకొంది. ఏపీలోని ఏలూరు జిల్లా చింతలపూడి మండలం కోటపాడులో పామర్తి మారేశ్వరరావు, జ్యోత్స్న (24) దంపతులు నివాసముంటున్నారు. బుధవారం రాత్రి మారేశ్వరరావు తమ్ముడు చెన్నారావు వివాహం జరగాల్సి ఉంది. ఆ రోజు మధ్యాహ్నం నుంచి జ్యోత్స్న కడుపు నొప్పితో బాధపడుతుండటంతో భర్త చింతలపూడిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యుడు మెరుగైన వైద్యం కోసం బయటకు తీసుకెళ్లాలని సూచించారు. అదే రోజు



రాత్రి తమ్ముడి వివాహం ఉండటంతో మారేశ్వరరావు తన కుటుంబ సభ్యులకు విషయం చెప్పి ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లికి భార్యను తీసుకొచ్చారు. సాయంత్రం ఓ స్కానింగ్ సెంటర్‌లో పరీక్ష చేయించారు. అనంతరం ఎదురుగా ఉన్న ఓ ప్రైవేటు ఎమర్జెన్సీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యుడు జ్యోత్స్న గర్భం దాల్చిందని, గర్భసంచిలో కాకుండా పేగులో పిండం పెరగటంతో అది పగిలిపోయి రక్తస్రావమైందని, వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పారు. దీంతో మారేశ్వరరావు రూ.40 వేలు ఫీజు చెల్లించారు. సదరు వైద్యునితోపాటు మరో ఇద్దరు వైద్యులు అదే రోజు రాత్రి బాధితురాలికి శస్త్ర చికిత్స చేశారు. గురువారం ఉదయం భర్తతో మాట్లాడిన కొద్దిసేపటికే ఆమె మృతి చెందింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ఆపరేషన్ వికటించే మృతి చెందిందని ఆరోపిస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు వచ్చి ఆందోళనకారులకు నచ్చజెప్పారు. సదరు వైద్యుడు మాట్లాడుతూ.. ఆసుపత్రికి తీసుకొచ్చే సమయంలోనే ఆమె పరిస్థితి బాగోలేదని, ఎక్కడికి తీసుకెళ్లినా ఫలితం ఉండబోదని స్పష్టం చేశామన్నారు. భర్త చేయమంటేనే జ్యోత్స్నకు ఆపరేషన్ చేశామని వివరించారు. ఆందోళన అనంతరం రాజీ కుదిరినట్లు సమాచారం. మృతురాలికి రెండేళ్ల కుమార్తె ఉంది.

# కండిషన్ల తిరకాసులు



వరంగల్, మే 2,: ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే.. ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోంది. విడతల వారీగా నగదును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో వేస్తోంది. అయితే.. ప్రభుత్వం రూ.5 లక్షలకు తోడు.. ఇంకా కొంచెం డబ్బులు కలిపి మంచిగా ఇల్లు కట్టుకోవాలని చాలామంది అనుకున్నారు. కానీ.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపే నిర్మించుకోవాలని ప్రభుత్వం షరతు పెడుతుండటంతో.. లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రంలో 70 వేల 122 ఇళ్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో 2వేల 830 మంది లబ్ధిదారులు పునాదిని పూర్తి చేసుకున్నారు. సుమారు 280 మందికిపైగా 600 చదరపు అడుగులకుపైగానే ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. దీన్ని గుర్తించిన అధికారులు మొదటి విడత బిల్లు రూ.లక్ష విడుదలకు నిరాకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునాదిలో మార్పులు చేసుకుంటేనే బిల్లులు అందిస్తామని స్పష్టం చేస్తున్నారు.ఈ పథకంలో భాగంగా సొంత స్థలాలు ఉన్నవారు తమకు నచ్చిన విస్తీర్ణంలో నిర్మాణాలు చేసుకోవచ్చని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని ప్రభుత్వం పలు సందర్భాల్లో వెల్లడించింది. ఇందిరమ్మ మోడల్ ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటులో ఉంచింది. ఎలాంటి నిబంధనలను పెట్టబోమని స్పష్టం చేసింది. కానీ తాజాగా అధికారులు 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్యలోనే ఇంటిని నిర్మించుకోవాలని పదేపదే చెబుతుండడంతో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు.ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలు కాకుండా.. తాము కూడా ఇంటికి అదనంగా ఖర్చు చేసుకుంటున్నామని, ఇప్పుడు నిబంధనలు విధిస్తే ఎలా అని లబ్ధిదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. 600 చదరపు అడుగులు దాటితే బీపీఎల్ పరిధిలోకి రారని అధికారులు వివరిస్తున్నారు. పేదల ఇళ్లను 400 చదరపు అడుగుల్లోనే నిర్మించాలని.. ప్రభుత్వం అదనంగా 200 చదరపు అడుగులకు పెంచిందని గృహ నిర్మాణ శాఖ చెబుతోంది. 5వ తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఉండాలనే నిబంధనను విస్తృతంగా ప్రచారం చేయాలని.. క్షేత్రస్థాయి అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తున్నారు. నిబంధనల ప్రకారం కాకుండా.. నచ్చినట్టు కట్టుకుంటే బిల్లులు రావనే విషయంపై అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు.


తాపీ మేస్త్రీలకు ఫుల్ డిమాండ్: ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో సమస్యలు ఎదురవుతున్నాయి. కచ్చితంగా లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరిగింది. అయితే ఈ పథకం ముదుకు సాగాలంటే.. భవన నిర్మాణ పనులు చేపట్టే తాపీ మేస్త్రీలు కీలకం. కానీ ప్రస్తుతం సరిపడా లేరు. దీంతో ప్రభుత్వ ఆదేశంతో అధికారులు దృష్టిపెట్టారు. గ్రామాల్లో కొరత ఉండటంతో.. ఎంపిక చేసిన కొందరికి శిక్షణ ఇప్పించేందుకు కసరత్తు చేస్తున్నారు.యువత అన్ని రంగాల్లో పని చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ భవన నిర్మాణ రంగానికి వచ్చేసరికి విముఖత కనబరుస్తున్నారు. దీంతో శిక్షణ ఇప్పించడం కూడా అధికారులకు కష్టంగా మారుతోంది. అయినా కొందరిని ఎంపిక చేసి.. నిర్మాణ పనుల్లో ఎదురయ్యే ఆటంకాలు, మెలకువలు ఇతర అంశాలపై నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించనున్నారు.ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోంది. ఆ ఖర్చుతోనే దృఢమైన నిర్మాణం ఎలా చేపట్టాలి, పునాది ఎలా ఉండాలి, సిమెంటు, ఇసుక, కంకర ఎంత పరిమాణంలో వినియోగించాలి, గోడ గట్టిగా ఉండాలంటే ఏంచేయాలి, స్లాబ్‌లో ఇనుము ఎంత వాడాలి ఇతర అంశాలపై అయిదు రోజులపాటు భోజన సౌకర్యంతో శిక్షణ ఇప్పించనున్నారు. ఇందిరమ్మ ఇళ్లే కాకుండా.. భవిష్యత్తులో ఇతర ప్రైవేటు భవన నిర్మాణాల్లోనూ వీరికి ఉపాధి లభించేలా చేస్తామని అధికారులు భరోసా ఇస్తున్నారు.కొరత లేకుండా చేసేందుకు మహిళా తాపీమేస్త్రీలను కూడా ప్రభుత్వం రంగంలోకి దించుతోంది. తొలిసారిగా మహబూబ్ నగర్ జిల్లాలో 40 మంది మహిళలు తాపీ మేస్త్రీలుగా శిక్షణ తీసుకున్నారు. వీరికి కూడా న్యాక్ ఆధ్వర్యంలోనే శిక్షణ ఇచ్చారు. గతంలో భవన నిర్మాణ కూలీలుగా పనిచేసిన అనుభవం ఉన్న మహిళలను ఎంపిక చేశారు. వీరికి తక్కువ బడ్జెట్‌లో ఇంటిని ఎలా నిర్మించాలో శిక్షణలో వివరించారు.తెలంగాణతో పోలిస్తే.. ఆంధ్రాలో తాపీ మేస్త్రీలు ఎక్కువగా ఉంటారు. ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఎక్కువ మంది ఉంటారు. ఇప్పటికే హైదరాబాద్ సహా.. తెలంగాణలోని పలు జిల్లాల్లో వీరు పని చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు తాపీ మేస్త్రీల కొరత రావడంతో.. ప్రస్తుతం వీరికి డిమాండ్ పెరిగింది. ఆంధ్రా సరిహద్దు జిల్లాల్లో కొందరు లబ్ధిదారులు ఇప్పటికే వీరిని సంప్రదించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఆంధ్రా ప్రాంతానికి తాపీ మేస్త్రీలు పనులు చేస్తున్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణ గోడ ప్రతులను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల



కొత్తపల్లి మండలం వే 02: చింతకుంట గ్రామంలో ఈనెల11వ తారీకున శ్రీసీతరామ భక్త హనుమాన్ సహిత దేవాలయంలో నూట ఎనిమిది సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని చేపట్టానున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున కరీంనగర్ ఎమ్మెల్యే గంగులను వారి క్యాంపు కార్యాలయంలో చాలీసా పారాయణ బృంద సభ్యులు పెరుమాండ్ల కమల్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాములు నేడు ఎమ్మెల్యే గంగులను కలిశారు. చాలీసా పారాయణ కార్యక్రమానికి రావలసిందిగా వారిని ఆహ్వానిం చారు. అనంతరం హనుమాన్ మాలధారణ స్వామి పెరుమాండ్ల కమల్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన పారాయణానికి సంబంధించిన గోడప్రతులను ఎమ్మెల్యే గంగుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, మాజీ సర్పంచులు జింక సంపత్, నాయిని ప్రసాద్, శేఖర్ రావు, గురు స్వాములు రమణాచార్యులు, తిరుపతిగౌడ్, కమల్ గౌడ్ మరియు హనుమాన్ మాలాదారుల బృందం పాల్గొన్నారు.


# అక్రమంగా కబేళాలకు గోవుల తరలింపు.. అడ్డుకున్న పోలీసులు



ఇబ్రహీంపట్నం : అక్రమంగా గోవులను హైదరాబాద్ కబేళాలకు తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకెళితే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామం మీదుగా భారత్ బెంజ్ కంటైనర్ వాహనం 42 గోవులతో గురువారం రాత్రి విజయవాడ హైవే నుంచి ఇబ్రహీంపట్నం వైపు వెళ్తున్న తరుణంలో రాయపోల్ గ్రామం మీదుగా ప్రయాణిస్తుంది. ఆ వాహనాన్ని గమనించిన గ్రామానికి చెందిన కొందరు యువకులు గోవులను తరలిస్తున్నారని భావనతో వాహనాన్ని వెంబడించి రాయపోల్ ఇబ్రహీంపట్నం మార్గమధ్యలో ఆ వాహనాన్ని ఆపి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పెట్రోలింగ్ పోలీసులు అక్కడకు చేరుకుని వాహనాన్ని తనిఖీ చేయగా అందులో అక్రమంగా హైదరాబాద్ కబేళాలకు 42 గోవులను తారసపడ్డాయి. దీంతో పెట్రోలింగ్ పోలీసులు వాహనాన్ని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్న క్రమంలో బీజేపీ నాయకులు వాహనంతో పాటు పెద్ద ఎత్తున ర్యాలీగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు చేరుకుని అక్కడ నుంచి ఇబ్రహీంపట్నం గోపాల గోశాలకు గోవులను తరలించి వాటికి విముక్తి కలిగించారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**– జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ అమలు**
**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి ప్రతినిధి:జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్ తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారుల కు సూచించారు. జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు. పెద్దపల్లిలోని కూనారం జంక్షన్, కమాన్ జంక్షన్, బస్ స్టాండ్ జంక్షన్, మంథని ఫ్లైఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదన లు తయారు చేయాలని, అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. జంక్షన్ల కంటే ముందు ఇరువైపులా అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని రహదారి పిచ్చి మొక్కల తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజీవ్ రహదారిపై అవసరమై న చోట పోలీస్, ఆర్.టి.ఓ అధికారుల సమక్షంలో రంబల్ స్ట్రీప్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రహదారి పై అవసరమైన చోట హై మాస్ లైటింగ్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రహదారిపై టర్నింగ్ దగ్గర వెంటనే రేడియం స్టిక్కర్లతో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియాలో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజే యాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్, కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో వర్ష బీభత్సం..

**తడిసిన ధాన్యం, తీవ్రంగా నష్టపోయిన రైతులు**





గంటల పాటు ఈదురు గాలులు, రాళ్లతో కురిసిన వర్షం ప్రజలను అతలాకుతలం చేసింది. గాలుల కారణంగా మండలంలోని కొత్తపేట, బయ్యారం, బాలాజీ పేట, వెంకట్రాంపురం, జగ్గు తండా, బంజర తండా, నామలపాడు, నర్సాతండా ఉప్పలపాడు, మిర్యాల పెంట కంబాలపల్లి, కాచనపల్లివంటి గ్రామాల్లో పెద్ద పెద్ద చెట్లు నేలకొరిగాయి. పలు గ్రామాల్లో ఇండ్లపై కప్పులు , రేకులు గాలికి కొట్టుకుపోయాయి. ఇల్లందు- మహబూబాబాద్ జాతీయ రహదారి బయ్యారం శివారులో చెట్టు రహదారిపై పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొత్తపేట, ఉప్పలపాడు, బయ్యారం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లింది. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతోనే నష్టపోయామని రైతులు వాపోయారు. ధాన్యం భద్రపరచుకునేందుకు పట్టాలు కప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందారు. విపరీతమైన గాలి కారణంగా మామిడికాయలు రాలిపోవడంతో కౌలు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రంగాపురం ముత్యాలమ్మ ఆలయం వద్ద ఉన్న 150 ఏళ్ల మర్రి వృక్షం వేర్లతో సహా కూలిపోగా, బయ్యారంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న పురాతన మర్రిచెట్టు కొమ్మలు విరిగిపడ్డాయి. పలుచోట్ల స్తంభాలు, వైర్లు విరిగిపోవడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. విద్యుత్ పునరుద్ధరణకు ట్రాన్స్‌కో సిబ్బంది మరమ్మతులు ప్రారంభించారు. వర్షం కారణంగా జరిగిన నష్టాన్ని తహసిల్దార్ విజయ, సీఐ రవికుమార్, ఎస్ఐ తిరుపతి పర్యవేక్షించారు.

# మే 5 నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు: సీ ఎస్ రామకృష్ణారావు



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మే 2: మే 5 నుంచి 20 వరకు జిల్లాలోని ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం డా బీ ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సీఎస్ రామకృష్ణా రావు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ పరీక్ష నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మే నెలాఖరు వరకు భూ సమస్యలు పరిష్కారానికి వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలన్నారు. నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 5 నుంచి మే 20వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని ఆ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు.

పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12,759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా జరిగే రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి ఆదేశించారు. మే నెలాఖరు వరకు రెవెన్యూ సదస్సులల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.

గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో పాటు మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రశ్నా పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడతలో 700 కోట్ల నిధులు రానున్నాయని తెలిపారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు ఇంటి నిర్మాణం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. పైలెట్ గ్రామాలలో మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటి వరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు నిధులు విడుదల చేశామని తెలిపారు. ఇంటి నిర్మాణాలలో పురోగతి ఉండాలని, కలెక్టర్లు గృహ నిర్మాణ శాఖపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తూ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని అన్నారు. గృహ నిర్మాణాలు పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తేదీలోగా పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజాయిన్డర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్ట ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోని 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని, 72 వేల 507 అభ్యర్థులు పరీక్షకు హాజరావుతున్నట్లు తెలిపారు. పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమమని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకమవుతుందని తెలిపారు. అనర్హులకు అవకాశం ఇవ్వొద్దని, అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకి లాల్, ఆర్డిఓ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్‌పై డివైడర్‌ను ఢీకొట్టి కారు బోల్తా.. వ్యక్తి దుర్మరణం



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా బొగుళూరు సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. బొగుళూరు సమీపంలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 12 వద్ద ప్రమాద వశాత్తు అదుపుతప్పిన కారు డీవైడర్‌ను ఢీకొట్టింది. అప్పటికీ ఆగని కారు బోల్తా కొట్టింది. దీంతో కారును నడుపుతున్న దండుగుల తిరుమలేశ్ (30) అనే వ్యక్తి.. అందులో నుంచి రోడ్డుపై పడిపోయారు. తలకు బలంగా దెబ్బతగలడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆదిభట్ల పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రాహీంపట్నం దవాఖానకు తరలించారు. మరో ఘటనలో ఎల్బీనగర్ కామినేని ఫ్లైఓవర్‌పై కారు బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో అందులో ఉన్న ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. కారు నడిపిన వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

# సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగంచేసుకోవాలి



కరీంనగర్ మే 02:ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సీతారాంపూర్ లోని ఐ.వి.వై పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంతో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. ఇందులో భాగంగా ఐ.వి. వై పాఠశాల సహకారంతో 40 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 30 రోజుల పాటు కంప్యూటర్ అప్లికేషన్స్‌లో ఉచిత శిక్షణఇస్తున్నామని చెప్పారు.ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు వస్తే మరో బ్యాచిలో శిక్షణ ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో థియరీ, ప్రాక్టికల్స్ పై దృష్టిపెట్టి విజయవంతంగా కోచింగ్ పూర్తి చేయాలనీ సూచించారు. ఇప్పుడు నేర్చుకున్న నైపుణ్యం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఐ.వి.వై స్కూల్ చైర్మన్ పసుల మహేష్, కో చైర్మన్ శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతుల జీవితాల్లో ఆందోళన నింపిన వర్షం



కూసుమంచి : శుక్రవారం తెల్లవారుజామున ఆకస్మాత్తుగా తీవ్రస్థాయిలో గాలి దుమారం రావడంతో ఒక్కసారిగా పరిస్థితి తారుమారయ్యింది. రైతులు కల్లాలతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం పైన కప్పిన పట్టాలన్నీ గాలి దుమారానికి లేచి పోవడంతో రైతులు ఆందోళన చెందడంతో పాటు తీవ్ర గాలి దుమారంలో కూడా ధాన్యం రాశుల వద్దకు పరుగులు తీశారు. ధాన్యం తడిచిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో వృక్షాలు నేలకొరిగాయి. కాగా 2 గంటలకే విద్యుత్ అధికారులు విద్యుత్ నిలిపివేయడంతో మరల వర్షం తగ్గిన వెంటనే విద్యుత్ పునరుద్ధరణ చేశారు. కాగా మండల వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచిందని ఎటువంటి అభ్యంతరాలు తెలపకుండా కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చేగోమ్మ ఐకేపీ కేంద్రంలో గత వారం రోజుల నుంచి లారీలు లేక రవాణా ఆగిపోవడంతో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి వర్షం నీరు నిలిచి పోవడంతో ధాన్యం తడిచిపోయాయి. కాగా రైతులు మాత్రం తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనాలని కోరుకుంటున్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.